# కొత్తగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి

కలెక్టర్ కె. శశాంక



16వ పేజీలో...

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

మంగళవారం 09, ఆగష్టు 2022 | 16 పేజీలు



# అడవి దాటని.. రోదన

## ఆదివాసీలను చేరని అభివృద్ధి ఫలాలు

- కన్నీళ్లు తుడవని కంటితుడుపు చర్యలు
- మ్యూజియాల నిర్మాణంతోనే మురిసిపోతున్న ప్రభుత్వాలు
- ఏళ్లు గడిచినా అందని పోడు భూముల పట్టాలు
- ఏజెన్సీలో ఆగని ఫారెస్ట్ అధికారుల ఆగడాలు
- పోలవరంతో ఆనవాళ్లు కోల్పోబోతున్న ఆదివాసీ పల్లెలు

2 లో..

నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను మ్యూజియాల్లో చూస్తూ మురిసిపోతున్న పాలకులు అభివృద్ధి ఫలాలను అడవిబిడ్డలకు అందజేయటంలో పూర్తిగా విఫలమవుతూనే ఉన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు కావస్తున్నా ఆదివాసీ పల్లెల్లో ఆశించిన స్థాయిలో అభివృద్ధి గోచరించటం లేదు. అడవితల్లినే నమ్ముకుని పొట్టపోసుకుంటున్న ఆదివాసీ గిరిజనుల నోటికాడ బువ్వను లాగేసుకునే రీతిలో పోడు భూములకు వారిని దూరం చేస్తున్న తీరు తీవ్ర ఆందోళనకు గురిచేస్తుంది. ఏళ్ల తరబడి పోడుపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నా వారికి పట్టాలివ్వకపోగా ఫారెస్ట్ సిబ్బంది చేతికొచ్చిన పంటలను సైతం ధ్వంసం చేస్తున్న తీరు ఆవేదనకు గురిచేస్తోంది. గత సమైక్య ప్రభుత్వాలకన్నా ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆదివాసీల పట్ల కాస్త కరుణ చూపినప్పటికీ దశాబ్దాల కాలంగా వెన్నాడుతున్న దారిద్ర్యం ఆదివాసీలను వదలనంటుంది. తెలంగాణ సర్కారు కాస్త ముందడుగు వేయడం ద్వారా ఆదివాసీ గూడేలను గ్రామపంచాయతీలుగా మార్చటం.. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించటం కొంతలో కొంత ఆదివాసీలకు దక్కిన అభివృద్ధి ఫలాలుగా చెప్పవచ్చు.

---



2వ పేజీలో...

# వజ్రోత్సవాల వేడుకలలో పండుగ వాతావరణం కనిపించాలి

-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:

స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకలు పండుగ వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మండలస్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఈనెల ఈనెల 9వ తేదీ నుంచి 22వ తేదీ వరకు 14రోజులపాటు ఘనంగా చేపట్టే స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల ఏర్పాట్లపై మండలస్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈనెల 8వ తేదీ సోమవారం హైదరాబాద్‌లో స్వాతంత్ర భారత వజ్రోత్సవాలను రాష్ట్ర ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభిస్తున్నందున 9వ తేదీనుంచి 22వ తేదీ వరకు 14రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతీ ఇంటికి జాతీయ పతాకం అందించడమే కాకుండా మామిడితోరణాలతో పూలతో అలంకరించాలని రాత్రివేళల్లో విద్యుత్‌దీపాలతో



16వ పేజీలో...

# ప్రజావాణిలో వినతులను స్వీకరించిన కలెక్టర్

దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులకు ఆదేశం




## అడవి దాటని రోదన

(మొదటి పేజీ తరువాయి..)

ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీలు తమ అస్తిత్వం కోసం ఎన్నో అలుపెరగని పోరాటాలు చేస్తూ 1982 ఆగష్టు 9న జెనివాలో అటవీ వనరుల హక్కులకు సంబంధించిన సమస్యలపై 26 మంది స్వతంత్ర మానవ హక్కుల మేధావులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో 140 దేశాల ప్రతినిధులు పాల్గొని ఆదివాసీల సంరక్షణ కొరకు రూపొందించిన చట్టాలను ఐక్యరాజ్యసమితి ఆమోదం తెలిపింది. ఈ కమిటీ 1982 నుండి 10 సంవత్సరాల పాటు ప్రపంచ వ్యాప్తంగా తిరిగి ఆదివాసీల సమస్యలపై సమగ్రం అధ్యాయనం చేసి 1994 నుండి 2014వ సంవత్సరం వరకు ఆదివాసీ అభివృద్ధి కాలంగా పరిగణించి ఆగష్టు 9న అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం ప్రకటించింది. ఆదివాసీ దినోత్సవం రోజున ఆదివాసీల హక్కుల గురించి అవగాహన కల్పిస్తూ, ఆదివాసీలకు అండగా నిలబడి పోరాడిన పోరాట యోధుల గురించి స్మరించుకుంటారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 36 తెగలకు చెందిన ఆదివాసీలు ఉండేవారు. అయితే రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ రాష్ట్రంలో 16 తెగల వారు నివసిస్తున్నారు. వీరిలో ముఖ్యంగా గోండు, కోలం, ప్రధాన్, తోటి, అంధ, మన్నెవార్, చెంచు, నాయకపోడు, కోయ, కొండరెడ్డి తదితరులు తెలంగాణలో నివసిస్తున్నారు. ఈ తెగలకు ప్రత్యేక సంస్కృతి సంప్రదాయాలు కలిగి ఉంటారు. వీరు ఎక్కువగా ధింసా నృత్యం, గోదుల గుస్సాడి నృత్యం, దండారి కోలాట నృత్యం, సామంతుల మయూర నృత్యం, జోడియా, పూలపండ్ల నృత్యాలు, చెంచు నృత్యం, లంబాడీ, కోయ నృత్యాలు, కొండరెడ్ల కళాసంస్కృతి నృత్యం, ఈటల పండుగ, గిరిజనుల సంగీత వాయిద్యాలు వంటి రకరకాల నృత్యాలతో నాగరిక సమాజాలకు దూరంగా ప్రశాంత వాతావరణంలో నివసిస్తూ ఉంటారు. ఆధునిక సమాజంలోని కట్టుబట్టలను కొంతమంది అలవరుచుకున్నా .. నేటికి అనేకమంది వారి సాంప్రదాయ దుస్తులలోనే జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వాలు ఆదివాసీలు, కొండరెడ్లు కొరకు ఐటిడిఏల ద్వారా పక్కా గృహాలు నిర్మించి వాటిలో నివాసం ఉండమని ప్రోత్సహించినా నేటికి అనేక మంది ఆ పట్టా గృహాల పక్కన గుడిసెలు నిర్మించుకుని నివాసం ఉంటారు. మూఢనమ్మకాలను ఎక్కువగా నమ్ముతూ జీవనం సాగిస్తారు.

**-నేటికి అభివృద్ధికి ఆమడ దూరంలో ఆదివాసీ గ్రామాలు**

**-పోడు రగడతో ప్రశాంతత కోల్పోయిన ఆదివాసీ గ్రామాలు**

ప్రభుత్వాలు పాలకులు మారినా .. ఆదివాసీల తలరాతలు మారడం లేదని తమ హక్కుల కోసం నిరంతరంగా గళం విప్పుతూనే ఉన్నామని ఆదివాసీ సంఘాల నాయకులు ఆరోపించారు. అదేవిధంగా ఆదివాసీలను నిరక్షరాస్యత, అనారోగ్యం, పేదరికం వెంటాడుతూనే ఉన్నాయని, స్వాతంత్ర్యం వచ్చి ఏండ్లు గడుస్తున్నా ఇప్పటికి అనేక గిరిజన గ్రామాల్లో రవాణా, విద్యుత్ సౌకర్యాలు లేవని ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో గిరిజన గ్రామాలలో నేటికి విద్య, వైద్యం అందని ద్రాక్షగానే మిగిలిందని, తమ వెనకబాటు తనానికి మరో గిరిజన తెగ కారణంగా మారిందని ఆరోపిస్తున్నారు. ఎస్టీ జాబితానుండి లంబాడీలను తొలగించాలంటూ ఉద్యమాలు చేస్తూనే ఉన్నారు. ఉపాధి, విద్య అవకాశాలన్ని లంబాడీ తెగకే దక్కడంతో తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆదివాసీలు మండిపడుతున్నారు. ఆదివాసీల కొరకు అనేక చట్టాలు అమలులో ఉన్నా .. వాటిని అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధి చూపడం లేదంటూ ఆరోపిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రక్షణ కవచంగా చెప్పబడే సెక్షన్ 1/70యాక్ట్‌ను అమలు చేయడంలో అధికారులు చిత్తశుద్ధి చూపడం లేదని, ఇది చాలదన్నట్లుగా మూలిగే నక్కపై తాటికాయ పడుతున్నట్లుగా ఆదివాసీల ఉనికిని కాపాడే జీవో నెంబర్ 3ను రద్దు చేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన జీవోతో ఆదివాసీల మనుగడే ప్రశ్నార్థకరంగా మారిందని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. అటవీ హక్కుల చట్టం 2006 సవరణతో ఏజెన్సీ ప్రాంతంలో ఏళ్ళ తరబడి పోడు భూములను దున్నుకొని అదే భూముల్లో ఇండ్లు నిర్మించుకుని బ్రతుకుతున్న అనేక మంది గిరిజనులకు పోడు భూముల హక్కు పత్రాలను అందజేయడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని, స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని గాలికి వదిలేశారని, నిత్యం అధికారులకు – గిరిజనులకు మధ్య నిప్పు రాజేసీ పాలకులు చోద్యం చూస్తున్నారని ఆరోపిస్తున్నారు. నేడు తెలంగాణ వ్యాప్తంగా ఆదివాసీలకు అత్యంత సమస్యాత్మకంగా మారిన పోడు భూముల వ్యవహారాన్ని ఈ ప్రపంచ ఆదివాసీ దినోత్సవ రోజునైనా పరిష్కారం చూపించి ఆదివాసీలపై ఉన్న ప్రేమను నిరూపించుకోవాలని కోరుతున్నారు.

**తెలంగాణ ప్రభుత్వ హయాంలో...**

ఆదివాసీల అభ్యున్నతే ధ్యేయంగా తెలంగాణ సర్కారు ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు చేయూతనిస్తూ ప్రత్యేక నిధులను కేటాయిస్తున్నది. అనేక దశాబ్దాలుగా "మావ నాటే మావ రాజ్" మా గూడెల్లో మా పాలన అంటూ ఆదివాసీ గిరిజన బిడ్డలు కన్న కళను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చింది. ఆదివాసీ గూడెలు, గిరిజన తండాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 3,146 గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసి ఈ పంచాయతీలలో గిరిజనులకే పాలించే అధికారం కల్పించింది. ప్రతి గ్రామపంచాయతీలో పంచాయతీ భవనాలు నిర్మించడానికి రూ.25లక్షల చొప్పున నిధులు కేటాయించింది. అదేవిధంగా గిరిజన ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి కొరకు సుమారు రూ.1000 కోట్లు కేటాయించి గిరిజన గూడెంలు, తండాల రూపరేఖలను మార్చి వేసింది. అదేవిధంగా హైద్రాబాద్ నడిబొడ్డున ఆదివాసీ, బంజారా భవనాలు నిర్మించింది. గోండు పోరాట యోధుడు రాంజీగోండు పేరిట రూ.15కోట్లతో స్మారక మ్యూజియం నిర్మాణానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. గిరిజన సంస్కృతికి ప్రతీకలుగా రాష్ట్రంలో ఆరు మ్యూజియాలను ఏర్పాటు చేసింది. అందులో హైద్రాబాద్‌లో నెహ్రూ గిరిజన మ్యూజియాన్ని పూర్తిస్థాయి గిరిజన సంస్కృతితో నిర్మించింది. భద్రాచలంలోని కోయ, కొండరెడ్డి మ్యూజియం, మన్ననూరులో చెంచులక్ష్మి, కెరమిరిజోడేఘాట్‌లో కొమరంభీం, మేడారంలో సమ్మక్క సారలమ్మల మ్యూజియం, కానాపురం అశోకనగరంలో కోయ మ్యూజియంలోను నిర్మించింది. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ద్వారా గిరిజనులకు ఉపాధి కల్పిస్తూ ప్రోత్సాహకం కల్పిస్తున్నది. జీసీసీతో పాటు భద్రాచలం, ఏటూరునాగారం, ఊట్నూరు ఐటిడిప పరిధిలో స్వయంసహాయక సంఘాలు ఏర్పాటు చేసి వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి "గిరి బ్రాండ్" పేరుతో అటవీ ఉత్పత్తులను సేకరించి అట్టి ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించింది. జీసీసీ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 18 పెట్రోల్‌బంక్‌లు నిర్వహిస్తుండగా మరో 19 కొత్త బంకులను ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు రూపొందించింది. గిరిజనుల కోసం 22 డిగ్రీ కాలేజీలు, 3467 గిరిజన ఆవాసాలను నిర్మించింది. రాష్ట్రంలో ఆదివాసీ గిరిజన బంధు పాలన కొనసాగిస్తుందని, దేశంలో 16 కోట్లమంది గిరిజనుల జనాభా ఉంటే కేంద్ర ప్రభుత్వం 8 వేల కోట్ల బడ్జెట్‌లో కేటాయిoచిందని, కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 38లక్షల గిరిజనులకు 16,655 కోట్లను బడ్జెట్‌లో కేటాయించిన ఘనత ఒక సీఎం కేసిఆర్‌దేనని ఆదివాసీ గిరిజన సంస్కృతి సంప్రదాయాలు పరిరక్షణ విద్యాఅవకాశాల కల్పనతో పాటు నిరుద్యోగులకు శిక్షణ ఇస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించే ఏకైక ప్రభుత్వం కేసిఆర్ ప్రభుత్వం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఇటీవల భద్రాచలం ఐటిడిఏలో జరిగిన పాలకమండలి సమావేశంలో పేర్కొన్నారు.

**-పోలవరం ... గిరిజనుల పాలిట శాపం**

పోలవరం నిర్మాణం గిరిజనుల పాలిట శాపమని, పోలవరం నిర్మాణంతో మైదాన ప్రాంతాలకు లబ్ధిపొందితే శాపం గిరిజనులు అనుభవించాలా అని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ సోందె వీరయ్య ఆరోపించారు. పోలవరం నిర్మాణంతో వందలాది గిరిజన గ్రామాలు ఉనికిని కోల్పోతున్నాయని, గిరిజన సంస్కృతి కాలగర్భంలో కలిసిపోతుందని ఆరోపించారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన లేని పాలకులు వలన ఆదివాసీలు తీవ్రంగా నష్టపోతున్నారని, ఇప్పటికే జీవో నెంబర్ 3 రద్దు చేయడం ద్వారా ఎస్టీ రిజర్వేషన్‌లో ఆదివాసీలు నష్టపోయారని ఆరోపించారు. జీవో నెంబర్ 3 రద్దు తరువాత ఆదివాసీ ప్రాంతాలలో గిరిజనేతరులే ఉద్యోగ అవకాశాలను పొందుతున్నారని, ఎక్కడ గిరిజనులకు ఉద్యోగాలు వచ్చిన దాఖలాలు లేవని ఆరోపించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఇక్కడ ఆదివాసీల పాలిట పండుగ కాదని, ఉనికిని కాపాడుకోవడానికి చేసే పోరాటమని ఆవేదన వ్యక్తం చేశారు.

## టీఆర్ఎస్ సర్పంచ్ కబ్జా పర్వం..!



**- రాత్రికి రాత్రే కందిచేను ట్రాక్టర్‌తో ధ్వంసం**

**- రైతు కుటుంబంపై పోలీసులతో భయభ్రాంతులకు గురిచేస్తూ బెదిరింపులు**

**- భూమిని పట్టా చేసుకొనే ప్రయత్నంలో సర్పంచ్**

**రఘునాథపల్లి, ఆగస్టు8, ప్రభాతవార్త:**
మండలంలో నూతనంగా ఏర్పడిన రామాయణ బంగ్లా గ్రామపంచాయతీ పరిధిలో గల శివారులో అదే గ్రామానికి చెందిన మారబోయిన లక్ష్మయ్యకు 793/ఎ లో రెండు ఎకరాల 14గుంటలు, గత 30సంవత్సరాల క్రితమే ఆయన కొనుగోలు చేసి వ్యవసాయం చేసుకుంటుండగా ఈ మధ్యనే వారి భూమిపక్కన 18గుంటలు కొనుగోలు చేసిన గ్రామ టీఆర్ఎస్‌పార్టీ సర్పంచ్ బక్క యాదగిరి తన భూమిలోకి దౌర్జన్యంగా వచ్చి కబ్జా చేసుకున్నది గాక తమ భూమిని పట్టా చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నాడని తెలిసి బాధిత రైతులు అడ్డుకోవడంతో పోలీసులతో కలిసి తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తంచేస్తూ ఆరోపించారు. తమ భూమిలో కందిచేను వేస్తే రాత్రికి రాత్రి సర్పంచ్ ట్రాక్టర్‌తో తమ కందిచేను ధ్వంసం చేసినట్లు వారు వాపోయారు. ఇదేమిటని ప్రశ్నిస్తే ఈ భూమి తనదే అంటూ, ఏం చేసుకుంటారో చేసుకోండి అని యజమాని కుటుంబాన్ని బెదిరింపులకు పాల్పడుతు భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయమై మీడియా ప్రతినిధులు సర్పంచ్ బక క్క యాదగిరిని వివరణ కోరగా నేను ఎలాంటి భూకబ్జాలకు పాల్పడలేదన్నారు. మీరేం చేసుకుంటారో చేసుకోండి, ఏం రాసుకుంటారో రాసుకోండి అంటూ ఆయన దురుసుగా సమాధానమిచ్చారు. దీనిపై సంబంధిత రెవెన్యూశాఖ అధికారులు వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని బాధిత రైతు మారబోయిన లక్ష్మయ్య కుటుంబం కోరుతున్నారు.

## స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకలలో పండుగ వాతావరణం కనిపించాలి

(మొదటి పేజీ తరువాయి..)

అలంకరిస్తూ జాతీయతను ప్రతిబింబించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య కటౌట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. 9వ తేదీ నుంచి ప్రతీ రోజు జిల్లాలోని ఐదు సినిమాహాళ్లలో గాంధీ చలన చిత్రం ప్రదర్శిస్తున్నందున ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని 6వ తరగతి నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులు తిలకించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 10వ తేదీన వనమహోత్సవంలో భాగంగా ఫ్రీడమ్ పార్క్ ఏర్పాటుచేసి 75వజ్రోత్సవాల స్ఫూర్తి తెలియచేసే విధంగా మొక్కలునాటాలన్నారు. విద్యుత్ దీపాలతో బస్టాండ్, రైల్వేస్టేషన్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ముఖ్యకూడళ్లతోపాటు షాపింగ్ కాంప్లెక్స్, హోటల్స్, హాస్పిటల్స్‌లను కూడా అలంకరించాలన్నారు. 11వ తేదీన ఫ్రీడంరన్, జిల్లాక్రీడల అధికారి ఆధ్వర్యంలో ఉదయం 6.30గంటలకు రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్ వరకు నిర్వహించే రన్‌లో క్రీడాకారులతోపాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత స్వచ్ఛందంగా పాల్గొనాలన్నారు. 12వ తేదీన సోదర భావాన్ని చాటేందుకు, ఎన్జీవోలు స్వచ్ఛందంగా పాల్గొని దివ్యాంగులకు, అనాథలకు కూడా రాఖీకట్టి జాతీయ సమైక్యత భావాన్ని చాటాలన్నారు. కార్యక్రమాలను కేబుల్ టీవీలలో ప్రచారం చేయించాలన్నారు. 13వ తేదీన ఫ్రీడం ర్యాలీ ఉదయం 10గంటలకు నిర్వహించాలని ర్యాలీలో ఎన్ఎస్ఎస్, ఎన్జీవోలు పాల్గొనేలా చేసి ప్రతీ వార్డుకు 200నుంచి 300మంది వరకు సమీకరించుకుని భారీ ఎత్తున ప్లకార్డులు, బ్యానర్లతో ర్యాలీలు నిర్వహించాలన్నారు. ర్యాలీలో పాల్గొన్నవారు బతుకమ్మకుంట వద్దకు చేరుకుని త్రివర్ణ పతాక రంగులతో ఉన్న బెలూన్స్ విడిచిపెట్టాలన్నారు. 14న బస్టాండ్‌సెంటర్‌లో తెలంగాణ సాంస్కృతికసారథులచే కార్యక్రమాలను 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు చౌరస్తాలో నిర్వహించడం జరుగుతుందని, హెలిపాడ్ వద్ద క్రాకర్స్‌తోఫైర్ వేడుకలు నిర్వహించడతాయని తెలియచేశారు. 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకలునిర్వహిస్తామని, 16న జాతీయ గీతాలాపన నిర్వహించడం జరుగుతుందని, జాతీయ గీతాలాపన ఎక్కడివారు అక్కడే ఆలపించాలన్నారు. పోలీస్‌శాఖ జాతీయగీతం ఆలపించే సమయంలో కొద్దిసమయం పాటు రోడ్లను బ్లాక్‌చేయాలన్నారు. 17న రక్తదానం ప్రెస్టన్ కళాశాల ఆవరణలో సుమారు75మందితో చేయించాలన్నారు. 18న జిల్లాస్థాయి క్రీడోత్సవాలను నిర్వహిస్తామన్నారు. 16గ్రామస్థాయిలో, 17వ తేదీన మండలస్థాయిలో క్రీడలునిర్వహించిన వారికి ఫైనల్‌గా జిల్లాస్థాయిలో ఉంటాయన్నారు. 19న జిల్లాలోని హాస్పటల్స్ పీహెచ్‌సీలు, వృద్ధాశ్రమాలలో పండ్లు, స్వీట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించాలని, 20న రంగోలి కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీలు స్టేడియంలో నిర్వహించాలన్నారు. ఆసమయంలో వర్షాలు పడితే కార్యక్రమం నిర్వహించుకునేందుకు ప్రత్యామ్నాయంగా వ్యవసాయ మార్కెట్‌ను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. 21న మండల, జడ్పీ సమావేశాల నిర్వహణ ఉంటుందని, 22న ముగింపు కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఇంటింటికి పంపిణీ చేసిన జాతీయ పతాకాలను ఎగురవేయడంలో ప్రభుత్వనియమ నిబంధనలు తెలియచేయాలని జాతీయ పతాకాలు ప్రతీ ఇంటికి చేరే విధంగా పంపిణీ చేయాలని వాటిని ఆగస్టు 15వ తేదీన ఎగురవేసే విధంగా చర్యలుతీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలలో ముగ్గుల పోటీలు నిర్వహించాలని స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకలను పండుగ వాతావరణంలో చేపట్టాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భర్తకోసం భార్య అలుపెరుగని పోరాటం

## నాలుగేళ్లపాటు ప్రేమాయణం - విడాకులు ఇవ్వాలని వేధింపులు



**శాయంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త:** భర్తకోసం ఓ భార్య అలుపెరుగని పోరాటం చేస్తుంది ఒక మహిళ. ఒకటిరెండు రోజులు కాదు వారం రోజులుగా భర్తకోసం ఆమె ఎదురుచూస్తుంది. భర్త తన దగ్గరకు వచ్చేవరకు తగ్గేదేలే అంటోంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం... నీవుతప్ప నాకు ప్రపంచంలో మరొకరు ఎవరు లేరని, నిన్నే పెళ్లిచేసుకుని జీవితాంతం కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఓ యువకుడు మాయమాటలు చెప్పి నాలుగేళ్లపాటు ప్రేమాయణం కొనసాగించాడు. చివరికి యువతి పెళ్లిచేసుకోవాలని నిలదీయడంతో యువకుడు ముఖం చాటేయడంతో ప్రియుడి ఇంటిముందు ప్రియురాలు అనూష(23) ఆమరణ దీక్ష చేపట్టగా పెద్దల జోక్యంతో పెళ్లిచేసుకుని ఒకటయ్యారు. చివరికి విడాకులు ఇవ్వాలని వేధింపులకు గురి చేయడంతో ఆమె ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కోల్కోని తిరిగి ఇంటికి రాగా ఇంట్లోకి రానివ్వకపోవడంతో ఆమె దీక్ష చేపట్టింది. తనకున్యాయం చేయాలని వేడుకుంది. ఈ ఘటన మండలకేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. మండలంలోని కొమ్రరాజు సాయికిరణ్(27) మండలకేంద్రంలో ఫోటోగ్రాఫర్గా పనిచేస్తూ ఆత్మకూరుకు చెందిన అనూషతో నాలుగేళ్లగా ప్రేమాయణం కొనసాగించాడు. పెళ్లిచేసుకుంటానని నమ్మించాడని, చివరికి అనూష దీక్ష చేపట్టడంతో సాయికిరణ్ బంధువులు అదేరోజు పెద్దలసమక్షంలో వివాహం చేశారు. వివాహం జరిగిన నాటినుంచి కలిసి కాపురం చేయాలంటే తన సోదరి వివాహంజరిగే వరకు ఆరునెలల వ్యవధి కావాలని కోరాడు. అయినప్పటికీ అనూష ఒప్పుకుందని, తరువాత కొన్నిరోజులకు తనకు విడాకులు ఇవ్వాలని తనపై ఒత్తిడి తీసుకరావడమే కాకుండా గొడవపడడం, కొట్టడం చేశాడని తెలిపింది. దీంతో మనస్థాపం చెందిన అనూష మూడురోజుల క్రితం నెయిల్పాలిష్ తాగి అపస్మారక స్థితిలో పడిపోగా ఆమెను చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్ప త్రిలో చేర్పించారు. రెండురోజులపాటు చికిత్స తీసుకున్న అనూష ఆరోగ్యం కుదుట పడడంతో తిరిగి సాయికిరణ్ ఇంటికి రాగా మరల తనకు విడాకులు ఇవ్వాలని సాయికిరణ్ కుటుంబ సభ్యులతో సహా ఇంటికి తాళం వేసుకుని వెళ్లిపోయాడని తెలిపింది. తనకుసాయికిరణ్ ఆస్తిపాస్తులు వద్దని, కేవలం తనతో కాపురం చేయాలని, తనను భార్యగా స్వీకరించాలని ఆమె ఆదివారంనుంచి సాయికిరణ్ ఇంటిముందు దీక్ష చేపట్టింది. తనను ప్రేమ పేరుతో నాలుగేళ్లపాటు నమ్మించి ఇప్పుడునట్టేటా ముంచాడని, తనకున్యాయం చేయాలని బాధితురాలు అనూష వేడుకుంటుంది.

# ధరలకనుగుణంగా కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలి

## -ఎస్ఎఫ్ఐ పోరు యాత్రలో జిల్లా కార్యదర్శి కిరణ్

**మహముత్తారం, ఆగస్టు 8, ప్రభాతవార్త**

గురుకులాలు, సంక్షేమ వసతి గృహలలో పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దామెర కిరణ్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ పోరు యాత్రను ప్రారంభించిన కిరణ్ ఈనెల 11 నుండి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ప్రతి విద్యాసంస్థకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. జిల్లా అధ్యక్షులు అడపా సంతోష్ మహముత్తారం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం పోరు యాత్రను దామెర కిరణ్ మండలంలోని మదారం ఆశ్రమ పాఠశాలలో సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..ప్రభుత్వ విద్యారంగం ప్రారంభమై రెండు మాసాలు దాటుతున్నప్పటికీ విద్యారంగంలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడ అనే విధంగా తయారయ్యిందన్నారు. అదేవిధంగా గురుకులఆలు, ఆశ్రమ, సంక్షేమ వసతి గృహలలో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పోయినా కానీ రాష్ట్ర ప్రభుత్వం మెస్ కాస్మోటిక్ ఛార్జీలు పెంచకుండా 35రూపాయలతో మూడు పూటల భోజనం ఎలా సాధ్యపడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా కేజీ టు పిజీ ఉచిత విద్య అన్న రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు గురుకులాల పాఠశాలల ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్నా వాటికి సొంత భవనాలు నిర్మించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. లక్షల లక్షలకు రేట్లు ఇవ్వడానికి వెనుక ఆడడం లేదుగాని కట్టడానికి స్థలమున్న గురుకుల పాఠశాలకు సొంత భవనాలు నిర్మించడంలో మాత్రం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వాపోయారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికులు విద్యార్థులకు పెడుతున్న కూరగాయాల బిల్లులు రాక వారి ఒంటిపై ఉన్న పుస్తెలతాళ్లు అమ్ముకొని విద్యార్థులకు వంట చేస్తున్నారు కానీ రాష్ట్ర ప్రభుత్వం వారికి పెండింగ్ బిల్లులు విడుదల చేయడంలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని



ఆవేదన వ్యక్తం చేశారు. రెండోసారి ఎన్నికల ముందు ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామని గొప్పలు చెప్పిన టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ఇప్టపి వరకు దాని గురించి మాట్లాడకపోవడం అనేది విడ్డూరంగా ఉందన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఒక విద్యార్థి సుమారుగా లక్ష ఇరవై వేల రూపాయలు ఖర్చు పెడుతున్నామని గొప్పలు చెప్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పర్యవేక్షించే అధికారులను నియమించడంలో ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యారంగంలో ఎంఈఓ, డిఈఓ, ఉపాధ్యాయ, అటెండర్, స్వీపర్, వాచ్మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కేంద్రంలో ఉన్న బిజేపి ప్రభుత్వం తీసుకొస్తున్నటువంటి జాతీయ నూతన విద్యా విధానం 2020 తెలంగాణ రాష్టం అమలు చేయవద్దని వారు డిమాండ్ చేశారు. లేని యెడల ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు, స్మరన్, కిషోర్, సంపత్ రెడ్డి, తరుణ్, కార్తీక్, సాయిచంద్రం, అరవింద్ పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలంటూ ఎంపిడివోకు వినతి



**చెన్నారావుపేట, ప్రభాతవార్త**

సమస్యలు పరిష్కరించాలంటూ గ్రామపంచాయతీ కార్మికులు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో దయాకర్కు వినతిపత్రం అందించారు. ఈ మేరకు సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కార్మికులంతా తమ సమస్యలు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షులు కంచ దూడయ్య మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వెట్టి చాకిరి చేస్తున్న కార్మికులకు వేతనాలు మాత్రం పెరగడం లేదన్నారు. పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా ప్రభుత్వం జీతాలు ఇవ్వాలన్నారు. అలాగే అర్హులైన వారికి పదోన్నతి కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గర్నెపెల్లి రాజు, దాసరి రమేష్, అబ్బదాసి అశోక్, శ్యామ్కుమార్, నవీన్, బాబు, పులి రాజేందర్, పూల్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు లోను కావద్దు

## -కాటారం డిఎస్పి బోనాల కిషన్

**పలిమెల, ఆగస్టు 8, ప్రభాతవార్త**

యువత చెడు వ్యసనాలకు లోను కావద్దని కాటారం డిఎస్పి బోనాల కిషన్ అన్నారు. సోమవారం పలిమెల మండలకేంద్రంలో మహదేవపూర్ సిఐ తెలబోయిన కిరణ్, పలిమెల ఎస్ఐ అరుణ్ కుమార్ మరియు సిబ్బందితో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్థులతో డిఎస్పి కిషన్ మమేకమై మాట్లాడారు. గత కొన్ని రోజులుగా పడుతున్న అధిక వర్షాలు, వరదల కారణంగా జ్వరం, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని కావున చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను చదివించాలని, పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని, చదువులతో పాటు క్రీడల్లో ముందుండాలని యువతకు పిలుపునిచ్చారు. కొత్త అనుమానిత వ్యక్తులు ఎవరైనా వస్తే సమాచారం అందించాలని గ్రామస్థులకు సూచించారు. చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడినట్లు అయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# నేరాలు-దారుణాలు

## డ్రంక్ అండ్ డ్రైవ్లో ముగ్గురికి జైలుశిక్ష

**జనగామ టౌన్, ఆగస్టు8, ప్రభాతవార్త:**

డ్రంక్ అండ్ డ్రైవ్లో ముగ్గురికి జైలుశిక్ష వేయడం జరిగిందని జనగామ పోలీసులు తెలిపారు. జనగామ పోలీసులు డ్రంక్ డ్రైవ్ తనిఖీల్లో భాగంగా శ్రీకాంత్, విద్యాసాగర్, శ్రీనివాస్ అనే ముగ్గురిపై కేసునమోదు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా సెకండ్క్లాస్ మెజిస్ట్రేట్ వెంకటరామనర్సయ్య వారికి ఒకరోజు జైలుశిక్ష వేయడం జరిగిందని పోలీసులు తెలిపారు.

## మానసికస్థితి సరిగాలేని యువకుడి ఆత్మహత్య

**దామెర, ఆగస్టు 8, ప్రభాతవార్త:**

మానసికస్థితి సరిగాలేని ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన దామెర మండలకేంద్రంలో సోమవారం వెలుగుచూసింది. ఎస్ఐ హరిప్రియ , తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం... దామెర మండలకేంద్రానికి చెందిన బిజిలి శ్రీకాంత్(25)కు గత కొంతకాలంగా మానసిక స్థితి సరిగా ఉండడంలేదని, తల్లిదండ్రులతో కలిసి కొన్నిసంవత్సరాలు హైదరాబాద్లో ఉంటున్నాడని, ఈక్రమంలో ఆదివారం హన్మకొండ చర్చికి వెళ్లి అక్కడినుంచి దామెర వెళ్లి వస్తానని తల్లిదండ్రులకుచెప్పి వచ్చాడని, అదేరోజుసాయంత్రం దామెరలోని ఇంటికి చేరుకుని భోజనం చేసిపడుకున్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం చూడగా తన గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. తన మానసిక స్థితిసరిగా లేకపోవడంతో ఆత్మహత్య చేసుకున్నాడని తండ్రి బిజిలి రవి పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్ఐ హరిప్రియ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# స్వతంత్ర భారత వజ్రోత్సవాలను విజయవంతం చేయాలి



## -ఎంపిపి పంతకాని సమ్మయ్య

**కాటారం, ఆగస్టు 8, ప్రభాతవార్త**

స్వతంత్ర భారత వజ్రోత్సవాలను విజయవంతం చేయాలని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. సోమవారం కాటారం మండలకేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎంపిపి సమ్మయ్య మాట్లాడుతూ..ప్రభుత్వం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం ప్రతి గ్రామంలో అన్ని స్థాయిలా ప్రజాప్రతినిధులు మరియు అన్ని శాఖల అధికారుల సమన్వయం చేసుకొని దిగ్విజయం చేయవలసిందిగా కోరారు. అనంతరం గ్రామాలలో పంపిణీ చేయవలసిన జెండాలను పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, యంపిఓ యం.మల్లిఖార్జున్ రెడ్డి, ఏపిఓ ఎన్.వెంకన్న మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

## -ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు



**కాటారం, ఆగస్టు 8, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆదేశాలననుసరించి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కాటారం మండల పరిషత్ కాటారం మండల పరిధిలోని 24గ్రామ పంచాయతీలలో స్వాతంత్ర వజ్రోత్సవ కార్యక్రమాలను నేటి నుండి ఈనెల 21వరకు ఘనంగా నిర్వహించుకోవాలని కాటారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు సోమవారం తెలిపారు. కావున మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు మరియు ప్రతి ఒక్కరూ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి



**ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:**

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి తగు చర్యలు తీసుకొని ప్రజలకు వెంటనే సేవలు అందించాలన్నారు. కాగా ప్రజావాణిలో బాధితుల నుండి 90 ధరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వాసుచంద్ర, డీఆర్డీవో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది, పాల్గొన్నారు.

## కోవిడ్, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### డిఎంహెచ్‌వో డా॥ సాంబశివరావు

**ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:**

వర్షాకాలంలో నీరు నిల్వ ఉండడం, పరిసరాల పరిశుభ్రత లోపించడం వలన వివిధ రకాల వ్యాధులు సంక్రమిస్తాయని కోవిడ్, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సోమవారం హన్మకొండ జిల్లా డిఎంహెచ్‌వో డా॥ సాంబశివరావు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యారోగ్య శాఖ మరియు గ్రామీణ నీటిసరఫరా శాఖలు ముందస్తు చర్యలు చేపడుతున్నాయని అయితే ఇందులో ప్రజలు కూడా భాగస్వాములు కావాలన్నారు. దోమల ఉత్పత్తిని తగ్గించడానికి, ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, గుంతలను మట్టితో పూడ్చి వేయాలని, కూలర్లు, పాత డ్రమ్ములు, వాడని రోల్లు, పగిలిని కుండలు, సీసీలు ఇంటి ఆవరణలో లేకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు కిటికీలకు, డోర్‌లకు మెష్‌లు బిగించుకోవాలన్నారు. అలాగే ప్రజలు త్రాగు నీరు కలుషితం కాకుండా వేడి చేసుకొని త్రాగాలని, అధికారులు తప్పనిసరిగా వీధులలో క్లోరినేషన్ చేయాలన్నారు. కోవిడ్ పెరుగుతున్న కారణంగా ప్రతి ఒక్కరు మాస్కు ధరించాలని,



భౌతిక దూరం పాటించాలన్నారు.

## ఘనంగా ప్రారంభమైన భారత స్వతంత్ర్య వజ్రోత్సవం

**ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:**

స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆగస్టు 8 నుండి 22 వరకు భారత స్వతంత్ర్య వజ్రోత్సవాలను జరపాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం హన్మకొండ జిల్లాలో భారత స్వతంత్ర్య వజ్రోత్సవం వేడుకలు ఘనంగా ప్రారంభమైనాయి. నేడు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, గ్రామ పంచాయితీలో, ప్రతి ఇంటిపైన త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఎన్నో ఉద్యమాలకు నిలయంగా ఉండే పోరుగల్లైన ఓరుగల్లు జిల్లా వ్యాప్తంగా నాడు రజాకార్లను ఎదిరించిన జిల్లాగా ఓరుగల్లుకు ఒక చారిత్రకమైన చరిత్ర ఉంది. నాడు స్వాతంత్రోద్యమంలో రజాకార్ల చేతిలో ఎంతోమంది మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు. అందులో భాగంగానే జిల్లాలో పరకాలలో 1948 సెప్టెంబర్ 2న 23 మంది రజాకార్ల చేతిలో ఒకే రోజు చంపబడ్డారు. అమరవీరుల మృతి చిహ్నంగా పరకాలలో అమరధామ పార్కును ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగానే జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంతో పాటు చరిత్రాత్మకమైన వేయి స్థంభాల ఆలయాన్ని మూడు రంగులు వచ్చే విధంగా విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు.

## విద్యుత్ సవరణ బిల్లును కేంద్రం ఉపసంహరించుకోవాలి

### హన్మకొండ విద్యుత్ ఉద్యోగుల మహా ధర్నా

### సంఘీభావం తెలిపిన కాంగ్రెస్, కమ్యూనిస్టు, బిఎస్పీ పార్టీలు



**ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:**

కేంద్రం పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నన్న విద్యుత్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని, సేవ్ పవర్ సెక్టార్, సేవ్ ఇండియా అనే నినాదంతో ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం హన్మకొండ నక్కలగుట్టలోని విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ ఉద్యోగులు మహాధర్నా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ ఉభయ కమ్యూనిస్టులు, బిఎస్పీ పార్టీల నేతలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని సంఘీభావం ప్రకటించి తదుపరి ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేట్ వ్యక్తులైన ఆదానీ, అంబానీ లాంటి బడా పెట్టుబడిదారి వ్యవస్థకు అప్పగిస్తూ భారతదేశంలో ప్రభుత్వ ఆస్తులన్నీ అమ్మకానికి పెట్టడం దేశభద్రతకే ప్రమాదమన్నారు. గతంలో బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, రైల్వే, ఎయిర్‌లైన్స్ ఇలా అన్ని ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి ఉద్యోగస్తులకు, ప్రజలకు ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కరువయ్యే విధంగా ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతన్నదన్నారు. ఎన్నికల ముందు బిజెపి ప్రభుత్వం మీడియా ద్వారా పేదవాని బ్యాంకు ఖాతాలో నల్లధనాన్ని 15 లక్షలు వేస్తానని ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకొని మోడీ ప్రభుత్వం ఎనిమిదేళ్లలో లక్షల కోట్ల రూపాయలు అప్పుల ఊబిలోకి దేశాన్ని నెట్టిందన్నారు. ఈ ధర్నాలో హన్మకొండ జిల్లా సిపిఎం కన్వీనర్ బొడ్డ చక్రపాణి, బిఎస్పీ జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజు, తదితరులు మాట్లాడుతూ కేంద్రం వెంటనే విద్యుత్ సవరణ చట్ట బిల్లును ఉపసంహరించుకోవాలని విద్యుత్ సంస్థను అందులో పనిచేసే ఉద్యోగస్తులను, కార్మికులను కాపాడాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సంఘాల నేతలు, పలుశాఖ ఉద్యోగస్తులు, కార్మికులు, పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కోశాధికారిగా సంపత్

**శాయంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త:**



కొప్పుల గ్రామానికిచెందిన సీనియర్ ఆర్ఎంపీ వైద్యులు కర్రు సంపత్ తెలంగాణ ఆర్ఎంపీ పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్‌జిల్లా కోశాధికారిగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షులు నాగూర్ల సంతోష్ సోమవారం ఒకప్రకటనలో తెలిపారు. సంపత్ గతంలో మండల అధ్యక్షులుగా పనిచేశారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ ఆర్ఎంపీల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## వజ్రోత్సవ వేడుకలకు ఎంపికైన బట్టు సాంబయ్య

**నల్లబెల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త**

మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన సామాజిక సేవాకర్త తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మానస సాహిత్య సాంస్కృతి అకాడమి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే వార్షికోత్సవ వేడుకలు, వజ్రోత్సవ సంస్కృతిక వేడుకలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేష్ రాష్ట్రంలోని గాంధీ నగర్ విజయవాడ పట్టణంలో ప్రెస్‌క్లబ్ భవనంలో ఈ నెల 14న జరుగుతుందని ఆ సంస్థ అధ్యక్షులు సిహెచ్‌బిఎస్ బ్రహ్మానందం ఒక ప్రకటణలో పేర్కొన్నారు. ఈ వేడుకల్లో 13మందికి సన్మాన, అవార్డు గ్రహీతలుగా ఎంపిక చేసినట్లు అందులో బట్టు సాంబయ్యకు అవకాశం కలిగిందన్నారు. అందరికి సుపరిచితంగా ఉండే బట్టు సాంబయ్యకు ఇలాంటి అరుదైన గౌరవం దక్కడం అభినందనీయమని మండల ప్రజలతో పాటు వివిధ శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల వ్యక్తులు, విద్యావంతులు పేర్కొన్నారు.




## రిజిస్ట్రార్ చాంబర్‌లో బైఠాయించిన ఉద్యోగ సంఘాలు



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 8, ప్రభాతవార్త:**

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ కేయూ ఎన్‌జీవో, నాల్గవ తరగతి ఉద్యోగసంఘాలు రిజిస్ట్రార్ చాంబర్‌లో బైఠాయించారు. సోమవారంఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై రిజిస్ట్రార్ ఆచార్య బైరు వెంకట్రామిరెడ్డిని కలువగా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో సంఘాల నాయకులు రిజిస్ట్రార్ చాంబర్‌లో కూర్చొని విశ్వవిద్యాలయ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని మూడు మాసాలుగా ఉపకులపతి, రిజిస్ట్రార్‌ను కలిసినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో రిజిస్ట్రార్ చాంబర్‌లో బైఠాయించామని, సమస్యలు పరిష్కారం అయ్యేవరకు నిరసనలు కొనసాగుతాయన్నారు. 2013లోనియామకమైన ఉద్యోగులకు పీఆర్‌సీ అమలు చేయాలని,అదనపు డ్యూటీ రెమ్యునరేషన్, కారుణ్య నియామకాలు, అసిస్టెంట్ రిజిస్ట్రార్, లైబ్రరీ అసిస్టెంట్ 2, సీనియర్ అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్ పధోన్నతులు తదితర 20అంశాలు పరిష్కరించాలని వారు డిమాండ్‌చేశారు. నిరసన తెలిపిన వారిలో సంఘాల నాయకులు ఎల్.యాదగిరి, వి.తిరుపతి, ఎండి.యూనస్, ఎ.సతీస్‌బాబు, టి.ప్రభాకర్, అరుణకుమారి, జి.నిరంజన్, అబ్దుల్‌శుకూర్, కోర్నెల్, అంకూష్, రాజేశ్వర్, మల్లికాంబా, రామనాథం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించాలి



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 8, ప్రభాతవార్త:**

కేయూ క్యాంపస్‌లో ఆర్ట్స్ కాలేజీ ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో చేపట్టిన ఏడురోజుల సేవాశిబిరంలో భాగంగా సోమవారం చేపట్టిన హరితహారం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సురేష్‌లాల్, ఎన్ఎస్ఎస్ కేయూ కోఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ, అవెన్యూప్లాంటేషన్ ఇన్‌చార్జి డాక్టర్ వెంకటయ్యపాల్గొని మొక్కలు యూనివర్శిటి ఫస్ట్‌గేట్‌నుంచి గెస్ట్‌హౌస్ వరకు పిచ్చిమొక్కలను తొలగించి పూలమొక్కలు, అలంకార ప్రాయమైన మొక్కలను నాటారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సురేష్‌లాల్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు మొక్కలునాటే పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రతి గ్రామంలో మొక్కలునాటి వారి పరిసర ప్రాంతాలన్నీ శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వాసుదేవరెడ్డి, యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్‌ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎస్.శ్రీదేవి, డాక్టర్ మాదాసికనకయ్య, జే.చందులాల్, డాక్టర్ డి.శ్రీనివాస్, సుమారు60మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## సిద్దార్థ గురుకులంలో హరితహారం



**చెన్నారావుపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త**

చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకుల విద్యాలయంలో సోమవారం హరితహార కార్యక్రమం చేపట్టారు. ఇందుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపిడివో దయాకర్, ఎస్ఐ తోట మహేందర్‌లు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ నాటిన మొక్కలను కాపాడుకుంటేనే హరితహారానికి సార్ధకత ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు చెట్ల యొక్క ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. ఇందుకు విద్యార్థులు సైతం తమవంతు బాధ్యతగా ఇంటి ఆవరణంలో మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ విద్యాసంస్థల కరస్పాండెంట్ కందిగోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అందం కర్ణాకర్‌రెడ్డి, జక్కుల జగదీశ్వర్, మేడి రమేష్‌గౌడ్, వల్ల వేణు, ప్రవీణ్‌చౌదరి, జోసఫ్, కొండపర్తి కృష్ణమోహన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలోని సమస్యలను పరిష్కరించాలి

**నర్సంపేట,ఆగస్టు 8, ప్రభాతవార్త**

సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు గిరిజన సంక్షేమ జ్యోతిరావు పూలే మరియు మైనార్టీ గురుకుల పాఠశాల ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్లో పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు మరియు నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎబిఎస్ఎఫ్ మరియు పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు.అనంతరం బొట్ల నరేష్, గుర్రం అజయ్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని ఉన్న సాంఘీక సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల మైనార్టీ గురుకుల పాఠశాల ఎస్సీ, ఎస్టీ,బీసీ హాస్టల్లో పెరిగిన ధరలకు మెస్ చార్జ్ పెంచకపోవడంతో చాలీచాలనీ ఆహారం అందక విద్యార్థులు పస్తులు ఉండే పరిస్థితి నెలకొంది అన్నారు.హాస్టల్లు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ సంక్షేమ హాస్టల్లో సమస్యలు ఎక్కడ వేసిన ముంగడి అక్కడే అనే విధంగా ఉంది.గురుకుల కళాశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మంచి నీటి సౌకర్యం,మరుగు దొడ్లు, సొంత భవనాలు లేక ఇరిక గదిలో ఉంటూ ఎప్పుడు ఏం జరుగుతుందో అంటూ బిక్కుబిక్కున ఉంటూ విద్యను అభ్యసించే పరిస్థితి నొలకొంది.గురుకుల పాఠశాలలో ప్రభుత్వం అందించే మెనూ సక్రమంగా అందించకుండా ఇష్టానుసారంగా కాంట్రాక్టర్లు వాళ్లకు తోచిన విధంగా నాణ్యత నియమాలు పాటించకుండా కుళ్ళిపోయిన కూరగాయలు గురుకుల పాఠశాలకు పంపీయడం వలన అట్టి ఆహారం తిని విద్యార్థులు వాంతులు,విరోచనాలు చేసుకునే పరిస్థితి ఇటీవల కాలంలో అనేక దినపత్రికలో రావడం జరుగుతుంది మరియు గురుకుల పాఠశాలలో పర్యవేక్షణలోపించడంతో అధికారులు ఇష్టానుసారంగా వ్యవహారించడం వలన విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుంది.కావున కలెక్టర్ స్పందించి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్లో ప్రత్యేకంగా పర్యవేక్షణ చేసి విద్యార్థుల సమస్యలు తెలుసుకొని వారి సమస్యలు తీర్చవలసిందిగా కలెక్టర్‌ను హృదయపూర్వక ంగా వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రావణ్, చిరంజీవి, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల సమస్యలను పరిష్కరించాలి



**నల్లబెల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలోని బురదమయంగా మారడంతో ఈ సమస్యను వెంటనే ఆశాఖా ఉన్నతాధికారులు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ గోపికి సోమవారం ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా భలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు మంజూరి చేసి మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో గత నెల రోజుల నుండి బురదమయంగా మారి విద్యార్థులకు ఇబ్బంది కరంగా ఉందని నడవడానికి సైతం వీలుకాక పోవడం బాదాకరమన్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చామని స్పందించిన కలెక్టర్ సంబందిత విద్యాశాఖ జిల్లా అధికారికి సమస్య పరిష్కరించే విధంగా ఆదేశాలు జారి చేశారని ఆయన పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన జిల్లా కలెక్టర్‌ను ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, శ్రీకాంత్, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు జాతీయ జెండాల పంపిణి

**చెన్నారావుపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త**

స్థానిక ముగ్దుంపురంలోని జయముకి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం జాతీయ జెండాలను పంపిణి చేశారు. సెలబ్రేట్ హర్‌గర్ దినంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాల యాజమాన్యం పోస్టాఫిస్ నుండి వంద జాతీయ జెండాలను కొనుగోలు చేశారు. అట్టి జెండాలను కళాశాలలో ఆవిష్కరించి విద్యార్థులకు, అధ్యాపకులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం శంకర్‌రెడ్డి మాట్లాడుతూ 75 సంవత్సరాల వజ్రోత్సవ వేడుకలు అట్టహాసంగా జరుపుకోవాలన్నారు. జాతీయ భావాన్ని చట్టుకునేలా ప్రతి ఇంటా త్రివర్ణ పథకాన్ని ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, జానకి, ప్రొఫేసర్ లోకనాథరావు, వైస్ ప్రిన్సిపాల్ డా.శ్రీనివాసరావు, అకాడమి డీన్ ఎండి.హమీద్‌పాషా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సతీష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫేసర్ రమేష్‌కు డాక్టరేట్

**నర్సంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేటలో పనిచేస్తున్న బి.రమేష్ అసిస్టెంట్ ప్రొఫేసర్ ఆఫ్ హిస్టరికి డాక్టరేట్ ప్రధానం జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ లెప్టినెంట్ డాక్టర్ డా.బి.చంద్రమౌళి తెలిపారు. డా.బి.రమేష్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చరిత్ర విభాగంలో ఇందిర పి.అసోసియేట్ ప్రొఫేసర్ ఆధ్వర్యంలో పరిశోధన పూర్తి చేశారు. డాక్టర్ బి.రమేష్ కుతుబ్‌షాహీ పాలన కాలంలో ఎగుమతులు దిగుమతులపై



చారిత్రక అధ్యాయనం అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. మొన్న జరిగిన ఉస్మానియా యూనివర్సిటి 80వ స్నాతకోత్సవంలో తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర్యరాజన్, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వి రమణ చేతులుగా డాక్టరేట్ పట్టా అందుకున్నట్లు తెలిపారు.

## పనులను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలి



**నల్లబెల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త**

పల్లె ప్రగతి పనులను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని లేని పక్షంలో శాఖపరమైన చర్యలు తీసుకుంటామని డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలంలోని ముచ్చింపుల గ్రామంలో సోమవారం పల్లె ప్రగతి పనులను ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీలోని రికార్డులను పరిశీలించి వివిధ అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకుంఠ దామాలలో నీటి వసతి కల్పించాలని, అదేవిధంగా పల్లె ప్రగతి పనులను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి పనిలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని అలా ప్రజల భాగస్వామ్యంతోనే త్వరితగతిన గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. పనులలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, స్థానిక సర్పంచ్ బొట్ల సువర్ణ ఎల్లస్వామి, పంచాయతీ కార్యదర్శి అనిత, మల్టీ పర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**నర్స ంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త**

వీఆర్ఏల రాష్ట్ర ఐక్య కార్యాచరణ కమిటీ ఆదేశాల ప్రకారం నర్సంపేట తహసీల్దార్ కార్యాలయంలో 15వ రోజు నిరవధిక సమ్మె కొనసాగించారు.సోమవారం సీపిఎం పార్టీ వీఆర్ఏలకు సాంఘీభావం తెలపడం జరిగింది.సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కుమారస్వామి మాట్లాడుతూ వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత లేదు కొత్త రెవిన్యూ చట్టం తీసుకువచ్చిన ఈ ప్రభుత్వం వీఆర్ఏ వ్యవస్థలను తీసివేయడం వలన సోమవారం వీఆఏలకు ప్రొమోషన్స్ కూడా లేకుండా పోయినవి.వీఆర్ఏలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామి ప్రకారం వీఆర్ఏలకు తక్షణమే పే స్కేల్ జీవో విడుదల చేయాలని కోరడ జరిగింది.అదేవిధంగా అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్స్ కల్పించాలి మరియు 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు కల్పించాలనీ కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వీఆర్ఏ జేఏసీ చైర్మన్ బిర్రు సునీల్ కుమార్, గణేష్, ఉపేందర్, పురుషోత్తం, అనిల్, భిక్షపతి, ఫర్జానా, నాగదీప్తి, సరిత మరియు మండల వీఆర్ఏలు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేయాలని గత 15 రోజులుగా సమ్మె చేస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదని సిపిఐఎంఎల్ రాష్ట్ర నాయకులు మోడెం మల్లేషం అన్నారు. మండల కేంద్రంలో సోమవారం వీఆర్ఏల నిరవదిక సమ్మె 15వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలన్నారు. అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలన్నారు. చాలిచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పర్లపల్లి రవీందర్, నాగరాజు, సారంగం, సదయ్య, పైడయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణి

**నల్లబెల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బీసీ హాస్టల్ వర్కర్ సాంబమూర్తి తనసొంత ఖర్చులతో నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, విద్యార్థులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యా కమిటీ చైర్మన్ సట్ల రమేష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అదేవిధంగా విద్యార్థులకు సహృదయంతో సాంబమూర్తి పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు బహూకరించడం అభినందనీయమన్నారు. ఇలా దాతల సహకారం పేద విద్యార్థులకు అందేలా దాతలే రావాలని ఆయన కోరారు. అనంతరం సాంబమూర్తిని ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిక్షపతి, సుభాష్, రాంబాబు, శోభారాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కుండపోత వర్షం ... ఏజెన్సీ అస్తవ్యస్తం ..!!

**-వరద భీభత్సవంతో నీట మునిగిన పంటలు**

**-ఇండ్లు కూలీ నిరాశ్రయులైన ప్రజలు**

**-ఎడతెరిపి లేని భారీ వర్షానికి కష్టమైన ప్రజాజీవనం**

**-పంట నష్ట బాధితులకు పరిహారం ఇవ్వాలి**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

ఏజెన్సీలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. మండలంలోని పలు గ్రామాలలో వాగులు, వంకలు, వరదతో పొంగి ప్రవహిస్తున్నాయి. మరో వైపున వరి ముమ్మరంగా వేస్తున్నారు. వరద ప్రవాహం అంతా పంటపొలాలపై పడి ముంచెత్తింది. దీంతో వరి పంటలు నీట మునిగాయి. ఖాటాపురం క్లస్టర్, నర్సాపురం ఏరియాలో వేసిన నాట్లు నీటమునిగాయని, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని గ్రామాలలో రైతులు వేసిన పత్తి పంట వరదతో ముంచెత్తడంతో ఇసుక మేటలు వేశాయని రైతులు తెలిపారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేస్తే వరద మునిగి ఇసుక మేటలు వేసి నష్టపోయామని తెలిపారు. కుండపోత వర్షాలు కురుస్తున్నాయి.. ఎడతెరిపి లేకుండా కురుస్తుండడంతో ఏజెన్సీలోని జనజీవనం హస్తవ్యస్తంగా మారిందంటున్నారు. వర్షాలు తగ్గకుండా ఇదే విధంగా మరొక రెండు రోజులు కుండలో పోసిన విధంగా కురిస్తే వరి, పత్తి పంట, మిరపనార్లు నీటిలో మునిగి నష్టపోతామని పలు గ్రామాల రైతులు వాపోతున్నారు. అధికారులు గ్రామాల వారిగా పర్యటించి వరి, పత్తి పంటలు, నష్టపోయిన రైతుల ద్వారా తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి పరిహారం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పలు గ్రామాలలో కురిసిన వర్షాల వలన పంట నష్టాన్ని ప్రజాప్రతినిధులు చూశారని, రైతులు విలేకర్లకు తెలిపారు. మండల అభివృద్ధి అధికారులు కూడా దృష్టి పెట్టాలని రైతులు కోరుతున్నారు. రైతులు సాగు చేసిన పంటలు భారీ వర్షాలకు నీట మునిగి భారీగా నష్టపోయారని, కోలుకోలేని విధంగా రైతులు ఉంటే ప్రభుత్వం మరో వైపు స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలు అని, వైభవంగా నిర్వహించాలని చెప్పడం సిగ్గు చేటుగా ఉందని అన్నారు. రైతుల పట్ల ఎంత నిర్లక్ష్యమో తెలుస్తుందని



# టిఆర్ఎస్ నుండి కాంగ్రేస్‌లో చేరిన కొత్తూరు సర్పంచ్

**కాంగ్రేస్ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే సీతక్క**

**8 ఏళ్ల కేసిఆర్ పాలనలో పేదోడికి ఒరిగిందేమి లేదు**

**కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి సీతక్క**

*ములుగు, ఆగస్టు 8, ప్రభాతవార్త :*

ఎనిమిదేళ్ల కేసిఆర్ పాలనలో సామాన్యులకు ఒరిగేంది ఏమి లేదని కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. కొత్తూరు గ్రామసర్పంచ్ పారిజాతం వెంకటస్వామి తన అనుచరులు సుమారు 100 మందితో కాంగ్రేస్ పార్టీలో చేరగా సీతక్క ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కేసిఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని అన్నారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి, ఏక కాలంలో పంట రుణమాఫీ ఇంటికో ఉద్యోగం ఇస్తానని ఎన్నికల ముందు చెప్పి ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఆమె విమర్శించారు. పేద ప్రజలకు అండగా ఉంటున్న కాంగ్రేస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని, వచ్చే అసెంబ్లీ వచ్చే ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆమె అన్నారు. క్విట్ ఇండియా స్ఫూర్తితో ఈ నెల 9న గట్టమ్మ దేవాలయం నుండి మేడారం వరకు కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న పాదయాత్రకు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షులు బానోతు రవిచందర్, మండల అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా, రాయినిగూడెం సర్పంచ్ పిడబోయిన స్వామి, గ్రామ కమిటీ యూత్ అధ్యక్షులు సుమన్, మధు, నాయకులు పెద్ద సమ్మిరెడ్డి, చిన్న సమ్మిరెడ్డి, రాంరెడ్డి, వెలకంటి ధనమ్మ, దేవరనేని సుధాకర్ రావు, పేరాల పుష్పమ్మ, అల్లే కుమారస్వామి, ప్రమీల, చంద్రయ్య, సాంబరాజ్యం, ఇండ్ల రాంబాబు, రామగాని రాజేందర్, రామగాని రామకృష్ణ, మోషినిరావు, రవిచందర్ రావు, దేవేందర్ రావు, బండి మధు, ఇండ్ల రవి, నల్లాని సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

**పీరీల పండుగకు హాజరైన ఎమ్మెల్యే సీతక్క...**

తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు అద్దంపట్టే పీరీల పండుగకు ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరై తన భక్తి భావాన్ని చాటుకున్నారు. జంగాలపల్లి, కాశిందేవిపేట గ్రామాలలో ఆమె పీరీల దేవుళ్లను అలాయ్ బలాయ్ తీసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణలో హిందువులు, ముస్లింలు కలిసి జరుపుకునే పండుగల్లో ఒకటైన మొహర్రం ఎంతో చరిత్ర నేపథ్యం కలిగినదని ఆమె అన్నారు.

**మృతుల కుటుంబాలకు సీతక్క పరామర్శ...**

మండలంలోని పంచోత్కుల పల్లె గ్రామానికి చెందిన సోలెం నర్సయ్య, కరపతి నర్సయ్య, దబ్బకట్ల సమ్మయ్యలు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను సీతక్క ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. అలాగే జంగాలపల్లి గ్రామానికి చెందిన గజ్జి నగేష్, భూపాలనగర్ గ్రామానికి చెందిన గుండ స్వరూప కూడా ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని సీతక్క పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

**ఫర్టిలైజర్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే...**

ములుగు పట్టణంలో అబ్బాపూర్ గ్రామానికి చెందిన బొల్లకోటి ఫర్టిలైజర్ షాపును ఎమ్మెల్యే సీతక్క సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్‌లో ఘనంగా వజ్రోత్సవ వేడుకలు

**జ్యోతి ప్రజ్వలన చేసిన ప్రిన్సిపాల్ కుమార్**

**దేశ చరిత్రను ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి**

**జవహర్‌నగర్ గ్రామసర్పంచ్ శనిగరపు రమారమేష్**

*వెంకటాపూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త :*

75 వసంతాల వజ్రోత్సవ వేడుకలు జవహర్ నగర్ మాడల్ స్కూల్‌లో సోమవారం ఘనంగా నిర్వహంచారు. మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గండు కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శనిగరపు రమారమేష్, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ భేతి సతీష్‌లు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తుద ముట్టించి ప్రజలందరికీ స్వాతంత్ర్య ఫలాలను అందించి 75 వసంతాల స్వాతంత్ర్య భారతదేశం పట్ల నేటి యువతకు ఎంతో అవగాహన బాధ్యత, చరిత్ర తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల కష్టాలను వారి పోరాట పటిమను ప్రతి ఒక్కరు అర్థం చేసుకొని నిత్య జీవితంలో అన్వయించుకోవాలని వారన్నారు. కాగా ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ఒక లోగోను రంగవల్లిగా వేయడం జరిగింది. ఈ లోగోతో కూడిన రంగవల్లి విద్యార్థులను, ఉపాధ్యాయులను, అతిథులను ఆకర్షించింది. అలాగే విద్యార్థులు స్కూలు క్లాస్ రూమ్స్, స్కూలు ప్రాంగణం మొత్తం కూడా అలంకరించారు. ఈ నెల 10 వ తారీఖు నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని ప్రిన్సిపాల్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాలకుర్తి శ్రీధర్, కరుణాకర్, అయాజ్, రవికుమార్, రవీందర్, మాధవి, సునీత, వాణి, రాధిక, ప్రణీత, దివ్య, యూనస్, సంధ్యతో పాటు ఉపాధ్యాయులందరు పాల్గొన్నారు. అయితే ఈ ఆజాదీ వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులచే ఉపాధ్యాయులు స్లోగన్స్ చేయించడం పలువురిని ఆకట్టుకున్నాయి.







## చల్వాయిలో ఆజాదికా అమృత్ మహోత్సవం

*ములుగు, ఆగస్టు 8, ప్రభాతవార్త :*

గోవిందరావుపేట మండలంలోని చల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆజాది కా అమృత్ మహోత్సవం 75 వసంతాల స్వాతంత్ర్య ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్య క్రమాన్ని చల్వాయి గ్రామ ఉపసర్పంచ్ తేళ్ల హరిప్రసాద్, ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ చిక్కుల వెంకటేష్‌లు ప్రారంభించారు. ఉన్నత పాఠశాల తరగతి గదులను రంగు రంగుల కాగితాలతో, పూలతో, మామిడి తోరణాలతో, దేశనాయకుల చిత్రపటాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కుంజ రాజేశ్వర్ రావు ఉపాధ్యాయులు మోలుగూరి రమేష్, ఉప్పుతల ప్రసాద్, దామరాజు, సమ్మయ్య, చల్లగురుగుల మల్లయ్య, బూతుక్కారి శ్యాం సుందర్ రెడ్డి, అందె రమాదేవి, శ్రీరాముల శ్రీనివాస రావు, భూక్య సరిత, సుతారి మురళీధర్, ముడుంబ వెంకటరమణ మూర్తి, పూసం శ్రీదేవి, రాయబారపు దీప్తి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సమతుల్యతను కాపాడుకోవడం మనందరి బాధ్యత

*గార్ల, ఆగష్టు8 ప్రభాతవార్త:*

భ్రూణహత్యలను వ్యతిరేకిస్తు సమాజంలో ఆడ మగ నిష్పత్తిలో సమాజ




సమతుల్యతను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని చైల్డ్‌వెల్ఫేర్ కమిటి సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ పిలుపునిచ్చారు. బేటి పడావో-బేటి బచావో కార్యక్రమంలో భాగంగా మండల పరిధి పుల్లూరు గ్రామపంచాయితీ కార్యాలయంలో సరపంచ్ మాళోత్ జ్యోతిశంకర్ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజంలో ఆడ మగ నిష్పత్తిలో సమతుల్యత లోపిస్తుందని కాపాడుకోవాలని, ఆడపిల్లలను రక్షించడం చదివించడం ప్రతిఒక్కరి కనస బాధ్యత అని సూచించారు. భ్రూణహత్యలు, బాల్యవివాహలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆడపిల్లల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం అంటూ భ్రూణహత్యలకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేపించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతల నాగరాజు, పంచాయితీ కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు, ఆశావర్కర్స్, అంగన్‌వాడి కార్యకర్తలు, తదితరులున్నారు.

## ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులుగా మాగం లోకేష్

*గార్ల, ఆగష్టు8 ప్రభాతవార్త:*

ఏఐఎస్ఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా మాగం లోకేష్ ఎన్నుకైనాడు. ఏఐఎస్ఎఫ్ జిల్లా 3వ మహసభల సందర్భంగా అద్యక్ష కార్యదర్శులను ఎంపిక చేసినట్లు కార్యదర్శిగా వెలుగు శ్రావణ్‌తో పాటు నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన లోకేష్ మాట్లాడుతు నాపై నమ్మకం పెట్టి ఎంపిక చేసినందుకు నమ్మకాన్ని వమ్ముచేయకుండా బాద్యతాయుతంగా వ్యవహిరిస్తు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎటువంటి ఆటంకాలు, అడ్డంకులు ఎదురైనా ముందుండి పోరాటాలు సాగిస్తానని హమీ ఇచ్చారు. ఎంపిక చేసిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్రకమిటి, మాజీ రాష్ట్రనాయకులు విజయ సారథి, అజయ్ సారధి,లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపికపట్ల మండల నాయకులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.



# ములుగును ప్రతిష్టాత్మకంగా తీసుకోనున్న టిఆర్ఎస్

- ములుగు ఎమ్మెల్యే అభ్యర్థికై వెతుకులాట
- సీతక్కకు ధీటైన అభ్యర్థికై టిఆర్ఎస్ అన్వేషణ
- ఇప్పటికే డజను మంది టికెట్ ఆశిస్తున్న వైనం

**ములుగు, ఆగస్టు 8, ప్రభాతవార్త :** ములుగు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే స్థానాన్ని టిఆర్ఎస్ పార్టీ ఈ సారి ప్రతిష్టాత్మకంగా తీసుకోనుంది. గతంలో ఈ స్థానం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్క గెలుపొందగా, వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా ములుగు అసెంబ్లీ స్థానాన్ని దక్కించుకోవాలనే యోచనలో ఆ పార్టీ అధిష్టానం ఉన్నట్లు సమాచారం. ములుగు అసెంబ్లీ స్థానం ప్రస్తుతం సీతక్క ఎమ్మెల్యేగా మంచి పట్టు సాధించిన నేపథ్యంలో ఆమెను ఢీకొనలాంటే ధీటైన వ్యక్తి కావాలని అన్వేషణ చేస్తున్నారు. అందుకు గాను పార్టీ వర్గాలు స్థానికంగా ఉంటున్న జిల్లా నేతలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ వారితో పార్టీని పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ములుగు జిల్లాలో కాంగ్రెస్‌దే హవా నడుస్తుందని కొంత మంది పేర్కొంటున్నప్పటికీ, అలాంటిదేం లేదని టిఆర్ఎస్ ప్రముఖులు కొట్టిపారేస్తున్నారు. అయితే ఇప్పటికే ములుగు అసెంబ్లీ నియోజకవర్గంలో టిఆర్ఎస్ టికెట్ కోసం దాదాపు గా డజనుకు పైగానే వ్యక్తులు ఆశిస్తున్నారు. వచ్చే ఎన్నికల వరకు తనకే టికెట్ రావాలంటూ ఎవరికి వారే చాపకింద నీరులా తమకున్న పరిచయాలతో గ్రౌండ్ వర్క్ చేసుకుంటున్నారు. టికెట్ ఆశిస్తున్న వారిలో టిఆర్ఎస్ నాయకులు ఉండగా కొంత మంది ఉద్యోగులు సర్వీసులో ఉంటూ కూడా ప్రయత్నాలు చేస్తున్నారు. ములుగు జిల్లా కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి ఎమ్మెల్యేకు పోటీ చేయాలనే లక్ష్యంతో ఏకంగా తన ఉద్యోగానికి రిజైన్ చేసి ప్రజా క్షేత్రంలో తిరుగుతున్నారు. జిల్లా లో ఓ పేరుమోసిన ఆదివాసీ గిరిజన వైద్యులు గత 25 ఏళ్లుగా ఈ ప్రాంతంలో వైద్య సేవలు అందిస్తూ ప్రజలతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ తనను బరిలో నిలబడాలని ఆదేశిస్తే తాను పోటీకి సిద్ధంగా ఉన్నట్లు ఆయన అనధికారికంగా తెలిపారు. ఈ జిల్లాకు చెందిన ఓ పోలీసు ఆఫీసర్ సైతం వచ్చే ఎన్నికల వరకు తాను ఎలాగైనా టికెట్ తెచ్చుకోవాలని ఇప్పటి నుండే తన అనుయాయులతో సోషల్ మీడియాలో ప్రచారం నిర్వహించుకుంటున్నారు. లెక్చరర్ ఉద్యోగం రిజైన్ చేసి తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరు, ములుగు జిల్లా కేంద్రంలో విధులు నిర్వర్తించిన ములుగు ప్రాంతంలోనే టిఆర్ఎస్ పార్టీకి ఊపిరి పోసిన మరో నాయకుడు గత కొన్నేళ్ల నుండి పార్టీ టికెట్ ఆశిస్తున్నాడు. అయితే ములుగు జిల్లాలోని సమ్మక్క సారలమ్మ మండలంలోని జడ్పీ స్థాయి ప్రజాప్రతినిధి కూడా తాను పోటీకి ముందుకు వస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. మాజీ మంత్రి స్వర్గీయ చందూలాల్ కుమారుడు సైతం తన క్యాడర్‌తో టచ్‌లో ఉంటూ అసెంబ్లీ టికెట్ ఆశిస్తున్నట్లు సమాచారం. ములుగు జిల్లా కేంద్రంలోని మరో వైద్యుడు టిఆర్ఎస్ పార్టీ అనుబంధ సామాజిక బాధ్యునిగ ఉంటూ తన సామాజిక వర్గం ఓట్లు అధికంగా ఉన్నందున తాను సైతం పోటీలో ఉంటానని పేర్కొంటున్నారు. ఉపాధ్యాయ వృత్తిని త్యాగం చేసి తెలంగాణ ఉద్యమంలో తన పాట, మాటతో ఉద్యమకారులను ఉర్రూతలుగించిన జిల్లా కేంద్రానికి చెందిన ఓ గిరిజన నాయకుడు టిఆర్ఎస్ పార్టీని జిల్లాలో పటిష్టం చేసుకుంటూ ఎమ్మెల్యే టికెట్ పై ఆశలు పెంచుకున్నాడు, తన దురదృష్టమేమో కానీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవిని కట్టబెడితే అది కాస్తా కోర్టులో నడుస్తుంది. ములుగు మండలంలోని బండారుపల్లి గ్రామానికి చెందిన వైద్యుడు రూప్ శంకర్ కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆసుపత్రిని నిర్వహిస్తూ ములుగు జిల్లా రాజకీయాల్లో పరోక్షంగా ఉంటూ టికెట్ ఆశిస్తున్నారు. అందులో భాగంగానే తన స్వగ్రామమైన బండారుపల్లిలోని పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రమంతా టిఆర్ఎస్ ప్రభంజనం ఉండగా ములుగులో మాత్రం ఎమ్మెల్యే సీటు దక్కించుకోకపోవడం పట్ల టిఆర్ఎస్ పార్టీ అధిష్టానం జీర్ణించుకోలేకపోతుంది. ఏదీ ఏమైనప్పటికీ టిఆర్ఎస్ పార్టీ అధిష్టానం మాత్రం ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండి గెలిచే అభ్యర్థినే బరిలో నిలిపి ఈ సారైనా ములుగు స్థానాన్ని తన ఖాతాలో వేసుకోవాలని చూస్తుంది.




# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి



**వరంగల్ కలెక్టరేట్, ఆగష్టు 08, ప్రభాతవార్త:** అధికారుల అటెండెన్స్ తప్పనిసరిగా ఉండాలి ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డాక్టర్ బి.గోపి జిల్లా సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై ప్రజల సమస్యలపై 57ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించారు. వాటిని సంబంధిత శాఖల సిఫారస్ చేసి పెండింగ్ లేకుండా చూడాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా శరవేగంగా అభివృద్ధిలో ముందుకుపోవడానికి జిల్లా అధికారులు కృషి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాల పనితీరును పరిశీలించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ హరిసింగ్ ఆర్డీఓ మహేందర్ జి, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు సహాయం అందించాలని కలెక్టర్‌కు వినతి



**ఏటూర్‌నాగారం, ఆగస్టు 8, ప్రభాతవార్త:** మండలంలోని రామన్నగూడెం గ్రామంలోని గోదావరి వరద ముంపు బాధితులకు ప్రభుత్వ సహాయం అందించాలని కోరుతూ ఎంపీటీసీ అల్లి సుమలత శ్రీనివాస్‌లు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీటీసీ అల్లి సుమలత శ్రీనివాస్ మాట్లాడుతూ గోదావరి వరదల వల్ల రామన్నగూడెం గ్రామంలో 290 మందిని పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. కానీ ప్రభుత్వం నుంచి వచ్చేటువంటి ఆర్థిక సహాయం రూ. 10 వేలు 120 మంది లబ్ధిదారులకు మాత్రమే అందిందని, మిగతా 170 మంది ముంపు బాధితులకు అందలేదని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని వినతిపత్రంలో కోరడం జరిగింది. ములుగు జిల్లా టీఆర్ఎస్ నాయకులు గోవింద నాయక్, తుమ్మ మల్లారెడ్డి, రామ్‌నగర్ సర్పంచ్ గారి రమాదేవి రమేష్, ఉప సర్పంచ్ గారి నాగేష్, పాల్తీయ మోహన్ పాల్గొన్నారు.

# డీఈఓ కార్యాలయంలో ఘనంగా వజ్రోత్సవ వేడుకలు

- షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు చేయాలి - ములుగు డీఈఓ జి. పాణిని

**ములుగు, ఆగస్టు 8, ప్రభాతవార్త :** 75 సంవత్సరాల స్వతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వజ్రోత్సవ వేడుకలను డీఈఓ కార్యాలయంలో సోమవారం ఘనంగా జరిగాయి. డీఈఓ జి. పాణిని మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వజ్రోత్సవ వేడుకలను జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు జరుపుకోవాలని తెలిపారు. స్వతంత్ర స్ఫూర్తిని, దేశ నాయకుల చరిత్ర విద్యార్థులకు తెలియజేయాలని కోరారు. షెడ్యూల్ ప్రకారం పాఠశాలల్లో కార్యక్రమాల నిర్వహణ జరుపాలని ఫోటోలను, వీడియోలను ఎంఐఎస్ కోఆర్డినేటర్లకు వాట్సాప్ ద్వారా పంపించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల విద్యార్థులకు వారికి కేటాయించిన తేదీలలో గాంధీ సినిమాను థియేటర్లలో చూపించాలని, దీనికి సంబంధించిన నోడల్ అధికారులు, సూపర్‌వైజర్లు, ఇంచార్జులు విధిగా హాజరుకావాలని కోరారు. వజ్రోత్సవాలలో భాగంగా విద్యార్థులకు దేశభక్తి గీతాలు, నాయకుల జీవిత చరిత్రను ఉపన్యాసం, వ్యాసరచన పోటీల ద్వారా తెలియజేయాలని డీఈఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్లు సుదర్శన్ రెడ్డి, సాంబయ్య, రాజు, కిరణ్, రవీందర్, రమేష్, నరేష్, డిసిఈబి సహాయ కార్యదర్శి విక్రం రాజు, ప్రధానోపాధ్యాయులు ఆదిరెడ్డి, భరత్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

- ఆదివాసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పీవోకు వినతి



**ఏటూర్‌నాగారం, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఐటీడీఏ ద్వారా అధికారికంగా నిర్వహించాలని కోరుతూ ఆదివాసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అంకిత్ (ఐఏఎస్)ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఉద్యోగుల సంఘం నాయకులు లక్ష్మయ్య, కాక భాస్కర్, మైనర్ బాబు, పెనక ప్రభాకర్, కృష్ణ, గంట లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో స్వాతంత్ర వజ్రోత్సవ ద్విసత్తహా వేడుకలు

**ఏటూర్‌నాగారం, ఆగస్టు 8, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తరగతి గదులను రంగు రంగు పూలతో 75వ స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలు ప్రతిబింబించేలా అలంకరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ భగద్వీత మాట్లాడుతూ పక్షం రోజుల పాటు జరిగే వేడుకలలో ఆటలు, పాటలు, వ్యాస రచన పోటీలు, ఎలక్యూషన్, రంగవల్లులు మరియు మొక్కలు నాటడం వంటి తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పవన్ రాజ్, అనిల్ కుమార్, అశోక్, వెంకటేశ్వర్లు, భిక్షం, వెంకటేష్, రాజ్ కుమార్, శంకర్, నరేష్, ఉపేందర్, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




# జేఈఈ మెయిన్‌లో సత్తా చాటిన విద్యార్థి

## ఓపెన్ కేటగిరిలో 44వందల ర్యాంక్

**పెద్దవంగర,ఆగష్టు 08, ప్రభాతవార్త:** మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన నాలి వెంకన్న లక్ష్మిల కుమారుడు నాలి శివకుమార్ జేఈఈ మెయిన్‌లో ఆల్ఇండియా 4400 ర్యాంక్ సాధించాడు. జాతీయ స్థాయి ఓపెన్ కేటగిరిలో ఈ ర్యాంక్ రావడంతో అతని కుటుంబం మరియు గ్రామంలో హర్షాతిరేకాలు మిన్నంటాయి. శివకుమార్ తొలుతనుండి చదువులో ప్రతిభ కనబరుస్తూ వస్తున్నాడు. జాతీయ స్థాయిలో ఉన్నత స్థాయిలో ఉన్నా ఐదు ఐఐటిలో ఎక్కడ సీటు వచ్చిన చేరాలని నిర్ణయించుకున్నట్లు శివకుమార్ తెలిపారు. కంప్యూటర్ సైన్స్(సీఎస్ఈ) బ్రాంచిలో చేరనున్నట్లు వెల్లడించారు. శివకుమార్ పదో తరగతిలో 10/10 జీపిఏ సాధించాడు. ఇంటర్‌లో వెయ్యి మార్కులకు గాను 984 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించాడు. ఇంటర్ హైదారాబాల్‌లోని శ్రీ చైతన్య క్యాంపస్‌లో చదువుకున్నాడు. శివకుమార్ కుటుంబానికి ఆనందానికి అవదుల్లేవు. శివకుమార్ తల్లిదండ్రులు సోదరుడు, ఇద్దరు అక్కలతోపాటు గ్రామస్థులు అభినందించి ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# ప్రొఫైల్ పిక్‌లు కాదు మార్చాల్సింది పేద ప్రజల బ్రతుకులు

**-ఉత్పత్తి శక్తులకు ఉపాధి కల్పించాలి**

**-నిరుద్యోగం రూపుమాపడానికి విద్య రంగంలో మార్పులకు అడుగులు వేయాలి**

**-పెంచిన నిత్యావసర వస్తువుల ధరలుతగ్గించాలి**

**-ఐద్వా కమిటీ ఆధ్వర్యంలో 1000 సంతకాల సేకరణ**

**-ఐద్వ రంగసాయిపేట కార్యదర్శిమాలోతు ప్రత్యూష**

*మామునూర్, ఆగష్టు 08, ప్రభాతవార్త*

వరంగల్ జిల్లా రంగశాయిపేట ఏరియా నాయుడు పెట్రోల్ పంప్ జంక్షన్ దగ్గర ఐద్వ రంగసాయిపేట ఏరియా కార్యదర్శి మాలోతు ప్రత్యూష ఆధ్వర్యంలో జరిగిన నిరసణ కార్యక్రమంలో ప్రత్యూష మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నోన్ని ధనవంతున్ని చేస్తూ పేదోన్ని వారికి కూలోడిగా, బానిసగా తయారు చేస్తూన్నాయన్నారు. రోజు బ్రతుకుడే కష్టమయే కూలోడికి ధరల మీద ధరలు పెంచుతూపోతే పేదల బ్రతుకులు దేవుడెరుగు గానీ పేదల బ్రతుకులు మారే దారి మాత్రం కానరాదన్నారు. దీనికి తోడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిత్యావసర వస్తువులధరలు విపరీతంగా పెంచడంతో సామాన్య ప్రజలు బ్రతకడమే కష్టంగా మారిందన్నారు. ప్రజలకు తోడుండాల్సిన ప్రభుత్వాలే ప్రజలకు భారంగామారినాయి ఒక్కదిక్కు సమాజం పేదరికంలో కూరుకుపోతుంటేకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశభక్తి నిరూపించుకోవడానికి ఏమోమో చేయాలని చెబుతున్నారు. ప్రొఫైల్ పిక్ మార్చునవసరం లేదు, దేశాన్ని ఆర్థిక సంక్షోభం, ఆకలి చావులు, నిరుద్యోగం, పెట్రోల్ డీజిల్, గ్యాస్ ధరలు, మత విద్వేషాలు, నల్లధనం నుంచి ఈదేశాన్ని రక్షించడం ధ్వజమెత్తారు. పెను భూతంలా కరోనా విజృంస్తుంటే చపనపట్లు కొట్టండి దీపాలు వెలింగించండి అన్నారు. ఇప్పుడేమో ఆగస్టు 15న ప్రొఫైల్ పిక్‌లు మార్చండి అని చెప్పడం దేశభక్తా మీరుచెప్పినట్లు ప్రొఫైల్ మార్చితే దేశంలో పేదరికంతో అల్లాడిపోతున్న ప్రజల ఆర్థిక వ్యవస్థ బాగుపడేదిలేదన్నారు. దేశంలో పేదరికంతో అల్లాడిపోతున్న ప్రజల ఆర్థిక వ్యవస్థ బాగుపడేది లేదన్నారు. దేశంలో నిరుద్యోగం ఆకలి చావులు ఆగుతాయన్నారు. మహిళలకు రక్షణ మత విద్వేశాలు పోతాయని మరి దేని కోసం ప్రొఫైల్ మార్చాలన్నారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలను తగ్గించాలి లేదంటే ఐద్వా ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామన్నారు. అనంతరం ఐద్వ ఆధ్వర్యంలో పెంచిన ధరలను దించాలని 1000 మంది సంతకాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగశాయిపేట ఏరియా కమిటీ ఎం. జ్యోతి, ఏరియా కమిటీ సభ్యులు ఎం. లావణ్య, లక్ష్మి, కవిత రేణుక, విజయ, పెద్దలావణ్య సునీత శారదా కల్పన అఖిల సువర్ణ కోమల, లక్ష్మి, అనూష, కవిత మాధవి, లావణ్య వెంకటలక్ష్మి ఉదయ శ్రీ, దీప తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర ఉద్యమంలో కమ్యూనిస్టుల పాత్ర అమోఘం

**-సమసమాజ స్థాపన లక్ష్యంగా సాగిన కమ్యూనిస్టులు**

**-స్వాతంత్ర ఉద్యమంలోప్రాణాలు ఒదిలిన కమ్యూనిస్టులు**

**- సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ముక్కెర రామస్వామి**

*మామునూర్, ఆగష్టు 08, ప్రభాతవార్త*

సీపీఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా 75వ స్వాతంత్ర వేడుకలను ఆగస్టు ఒకటి నుంచి 15 వరకు ఆర్ఎస్ఎస్ బీజేపి విధానాలకు వ్యతిరేఖంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కరీమాబాద్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి ముఖనయ అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పెదనద ఎత్తున పోరాటం చేసి స్వాతంత్రం సాధించుకోవడం జరిగింది. ఈ పోరాటంలో ఎందరో అమరవీరులు త్యాగ ఫలితంగా అశేష ప్రజానీకం కుల మత, భాష, ప్రాంతీయ విబేధాలు లేకుండా ఐక్యంగా ఉండి జాతీయోధ్యమంలో పాల్గొన్నారు. ఆ ఉద్యమంలో ప్రధాన పాత్ర కాంగ్రెస్ పోషించింది. అదే సమయంలో కమ్యూనిస్టు అమోఘమైన పాత్ర పోషించి పోరాటాన్ని ముందుకు సాగించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆర్ఎస్ఎస్ పాత్ర లేదని ఇప్పుడు వాళ్లు చెప్తున్న విషయం మేమే నిజమైన దేశభక్తులను అని ప్రచారం చేసుకుంటున్నారు. ఉద్యమం జరుగుతున్న కాలంలో బ్రిటీష్ పాలకులకు అనుకూలంగా ఆర్ఎస్ఎస్ వాళ్లు ఉద్యమాన్ని నీరుగార్చి విధంగా సర్వశక్తులు ప్రయత్నం చేసి అబద్దాలు ప్రచారంచేస్తున్నది క్విట్ ఇండియా ఉద్యమంలో చెప్పుకోదగింది ఏమిలేదన్నారు. బ్రిటీష్ పాలకులు ఉద్యమం జరుగుతున్న క్రమంలో కమ్యూనిస్టులపై కేసులు నిర్భందాలు ప్రయోగించి అనేక మంది కమ్యూనిస్టు నాయకులు కుట్ర కేసులు పెట్టి మీరత్ కుత్ర కేసు పెషావర్ కుట్ర కేసు అనేక రకాల కుట్రలు పెట్టి నిర్భందాలకు గురిచేసినటువంటి పరిస్థితి ఉంది. ఇది చరిత్ర సత్యం, బీజేపి అదికారంలోకి వచ్చి ఎనిమిది ఏండ్ల కాలంలో నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్, పెట్రోల్, డిజీల్‌ధరలు పెంచి ప్రభుత్వ రంగ సంస్థలను కారు చవకగా ఆధాని, అంబానీ సస్థలకు అమ్మడం కార్మిక చట్టాలను రద్దుచేయడం రైతులకు స్వేచ్ఛ మార్కెట్లు లేకుండాచేస్తున్న ఈజేపి విధానాలకు వ్యతిరేకంగా స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించి బీజేపి విధానాలను ఎండగట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు గున్నాల ప్రభాకర్, జయరాము, సలీమ్, రాము, వంశి, యాకమ్మ, శ్రీవాణి, రాజు, బేగం మాసుబి, సదానందం, అపర్ణ, అనిత నీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# వైద్య విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**-గుర్తింపు పొందిన వైద్య కళాశాలల్లో చేర్పించాలి**

**-వరంగల్ కాళోజీ హెల్‌నత యూనివర్సిటీ ముందు విద్యార్థులు వారి తల్లిదండ్రుల నిరసన**

*పోచమ్మమైదానం, ఆగష్టు 08, ప్రభాతవార్త*

రాష్ట్రంలోని ఎంఎన్ఆర్, మహావీర్, టీఆర్ఆర్ వైద్య కళాశాలలకు చెందిన ఎంబీబీఎస్, పీజీ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను సోమవారం గ్రేటర్ వరంగల్ నగరంలోని కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ముందు విద్యార్థులు వారి తల్లిదండ్రులు నిరసణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడు కళాశాలల రిజిస్ట్రేషన్లను రద్దుచేయడంతో సుమారు 530మంది విద్యార్థులు గత మూడు నెలలుగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఈ విషయంపై గత కొన్ని నెలలుగా మాకు న్యాయం చేయాలని అభ్యర్థించినప్పటికీ ఉన్నత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేకపోవడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా వైద్య విద్యార్థులు వారి తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తు బాగుండేలా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు చొరవ తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి విద్యార్థులను గుర్తింపు పొందిన వైద్య కళాశాలలకు వారిని పంపవల్సిందిగా తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. అలాగే పిల్లల భవిష్యత్తుకోసం లక్షలు వెచ్చించి విద్యార్థులను కళాశాలలో చేర్పించామని ఇప్పుడు ఆయా కళాశాలల రిజిస్ట్రేషన్ రద్దుచేయడంతో తీవ్ర మానసిక వేదనలకుగురవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంఎంసీ హైకోర్టు ఆదేశానుసారం తప్పకుండా గుర్తింపు పొందిన వైద్య కళాశాలల్లో చేర్పించాలని లేని పక్షంలో విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటి వరకు ఎంతో మంది వైద్యాధికారులను మెడికల్ బోర్డు అధికారులను కలిసి తమ ఆవేదనను విన్నవించామని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు స్పందించి ప్రభుత్వం నుంచి విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.



# 37వ డివిజన్ మైనార్టీ కాలనీ సమస్యలు తీర్చండి

**కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెడద వీరన్న**

*ఖిలావరంగల్, ఆగష్టు 08, ప్రభాతవార్త*

ఖిలావరంగల్ 37వ డివిజన్‌లో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెడద వీరన్న డివిజన్ అధ్యక్షుడు బోయిని దూడయ్య ఆధ్వర్యంలో మైనార్టీ ముస్లీం



11 బ్లాక్‌లో కొండ దంపతుల ఆదేశాల మేరకు పలు సమస్యలపై సొమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి బెడద వీరన్న డివిజన్ అద్యక్షులు బోయిని దూడయ్య, మీసాల ప్రకాష్, కరాటే ప్రభాకర్, చిప్ప వెంకటేశ్వర్లు, చిలువేరు శ్రీనివాస్, ముద్దెసాని రాధిక యండి అత్తర్, బెబ్బులి రాజేష్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి వీరన్న మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలతో మూడుకాలనీలుఅంత నీట మునిగి కాలనీ వాసులు నానా అవస్థలు పడుతున్న స్థానిక ఎమ్మెల్యే, మేయర్ జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు సందర్శించిన సమస్యకు పూరినత స్థాయి పరిష్కారం దొరకలేదు నేడు జరిగే అతిపెద్ద పండగ అయిన పీర్ల పండగ మరిచిపోయారన్నారు. వేలాది మంది ముస్లీంలు ఎంతో పవిత్రతో భక్తి శ్రద్ధలతో చేసుకునే పండగను పట్టించుకోకపోవడం విచారకరంమన్నారు. కనీసం నడిచి వెల్లడానికి కూడా అనుకూలంగా లేని రోడ్డును వెంటనే తాత్కాలికమరమ్మత్తులు చేయాలన్నారు. ఇప్పటికైనా పూర్తిస్తాయిలో మైనార్టీ కాలనీ సమస్యలను పరిష్కరించాలన్నారు. అండర్ రైల్వే గేట్ ప్రాంత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కాంగ్రెస్ నాయకులు నలివెల దేవేందర్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు మేడుదుల కుమార్ ఎస్సీ సెల్ అధ్యక్షుడుకలకుట్ల కుమార్ అంకతి జ్యోతి బోస్ ఎసిరెడ్డి ప్రభాకర్ బోళ్ళ కిరణ్, కొండా యువసేన అధ్యక్షులు శిరబోయిన గిరి నరేష్ నలివెల ఐలయ్య తోట ప్రభాకర్ గడ్డం రాజు ఎండీ ఆజ్మీర్ రాజేందర్ నాగరాజు తదితరులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీఆర్ఏల సమ్మెకు మద్దతు తెలిపిన ఎల్కతుర్తిమండల కాంగ్రెస్ పార్టీ

*ఎల్కతుర్తి, ఆగష్టు 08, ప్రభాతవార్త*



మండలంలోని వీఆర్ఏల దీక్ష గత 15 రోజుల నుంచి ఎల్కతుర్తి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండగ్ చేస్తూ వీఆర్ఏలు చేస్తున్న సమ్మెకు సొమవారం ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతూ వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గ్రామాల్లో ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి పనిచేసే వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోవడం ప్రభుత్వం యొక్క అసమర్థతకు నిదర్శనం అని వీఆర్ఏల పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, సీనియర్ నాయకులు శ్రీపతి మధుకర్, కిసాన్ సెల్ అద్యక్షుడు పెండ్యాల తిరుపతి, సీనియర్ నాయకులు గోడిశాల రాజన్న గౌడ్, శనిగరం వెంకటేష్ గ్రామశాఖ అద్యక్షులు శీలం అనిల్ కుమార్, బొల్లేపోగు రమేష్ బాబు, వార్డు సభ్యులు వినయ్ గౌడ్, యూత్ నాయకులు గోడిశాల నరేష్, హింగే శ్రీకాంత్, గుడెల్లి నవీన్, అంబాల శ్రీకాంత్, రమేష్, వెంకటరమణ, సహు, ప్రదీప్ గౌడ్ వంశీ గౌడ్, మండలంలోని వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి



సీఐ వి.చేరాలు

**పాలకుర్తి, ఆగస్టు8, ప్రభాతవార్త:** సైబర్ నేరాలపట్ల విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పాలకుర్తి సీఐ వట్టే చేరాలు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోగల కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో పాఠశాల ప్రత్యేక అధికారి బైరపాక నవీన, ప్రగతి విద్యాలయంలో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ వీరమనేని వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సైబర్నేరాలు, రోడ్డుసేఫ్టీ, ఫోర్జీల పట్ల వేర్వేరుగా కల్పించిన అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ తాళ్ల శ్రీకాంత్తో కలిసి సీఐ చేరాలు మాట్లాడారు. ఆన్లైన్ మోసాలు, ఓటీపీ, కోన్బనేగా కరోడ్పతి, ఇన్సూరెన్స్ మోసాలపట్ల విద్యార్థిని విద్యార్థులు తమ తల్లిదండ్రులను అప్రమత్తంగా ఉండేవిధంగా చూడాలని,మోసాలకు లోనుకాకుండా చైతన్యం చేయాలని సూచించారు. రోడ్డుసేఫ్టీ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు వాహనాలు నడిపేటప్పుడు మత్తుపానియాలు సేవించరాదని, సీటుబెల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. గుట్కా, గంజాయి, గుడుంబా, గ్యాంబ్లింగ్లకు బానిస కాకుండా నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. సైబర్నేరాలను, 4జీని అధిగమించి విద్యార్థినులు విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హైమావతి, ఆశ్లేష కల్పన, సంధ్య, నిర్మల, సుశ్మితలతోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఔషధ వ్యాపారులు నైతిక విలువలు పాటించాలి



**జనగామ టౌన్, ఆగస్టు8, ప్రభాతవార్త:** కెమిస్ట్ అండ్డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు వ్యాపారంలో నైతిక విలువలు పాటించాలని లయన్స్ ఇంటర్నేషనల్ రీజియన్ చైర్మన్ దొర్నాల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారము రాత్రి స్థానిక కెమిస్ట్ భవనంలో జనగామ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులచేత ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. అసోసియేషన్ అధ్యక్షులుగా బుక్కా రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దొర్నాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం లక్ష్యంగా సేవా దృక్పథంతో సభ్యులు పనిచేయాలని కోరారు. నూతన అధ్యక్షులు బి.ఆంజనేయులు మాట్లాడుతూ సభ్యులు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అసోసియేషన్ అభివృద్ధికి పాటుపడుతానన్నారు. సమావేశంలో పాల్గొన్న సీనియర్ నాయకుడు ఎల్.దేవరాజు, ఇతర నాయకులు, పురప్రముఖులు నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. ప్రధాన కార్యదర్శి బుక్కా బాలభద్రద్వాజ్ వందన సమర్పణ చేశారు. అసోసియేషన్ నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా బి.ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా బి.బాలభద్రద్వాజ్, కోశాధికారిగా కె.యాదగిరి, ఉపాధ్యక్షులుగా టి.ఆనందరావు, ఎం.అంజయ్య, బి.వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శులుగా వి.వెంకటేశ్వర్లు, కె.శ్రీనివాస్బాబు, ఎల్.వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా బి.వెంకటరమణ, ఎల్.సుమన్, జి.ఆర్.శ్రీశైలం, ఎ.కిరణ్కుమార్, కార్యవర్గ సభ్యులుగా రాములు, శ్రీనివాసులు, పాండరి, మల్లేశం, మంజునాథ, బద్రు, ఖలీల్, సోమేశ్వర, వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.

## పాదయాత్రను విజయవంతం చేయాలి



**జఫర్గడ్, ఆగస్టు8, ప్రభాతవార్త:** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్పార్టీ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య కోరారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు గడిచిన సందర్భంగా ఈనెల 9నుంచి 15వరకు జనగామ జిల్లాలోజాతీయ జెండా చేతపట్టుకుని ఆజాది కి జోరావ్ పాదయాత్ర జనగామ జిల్లా అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగా జఫర్గడ్ మండలంలోని తిమ్మంపేట గ్రామం నుంచి తమ్మడపల్లి(ఐ), ఉప్పుగల్లు,కూనూరు, కోనాయిచలం, సాగరం క్రాస్ కేజీతండా జాఫర్గడ్ మండలకేంద్రం నుంచి ఓబులాపురం వరకు పాదయాత్ర ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంపీపీలు,సర్పంచ్లు, ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు మాజీ మార్కెట్ చైర్మన్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, ముఖ్యనాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## గిరిజన మోర్చ రిజర్వేషన్ పెంపుకొరకు అదనపు కలెక్టర్కు వినతి



**జనగామ, ఆగస్టు8, ప్రభాతవార్త:** బీజేపీ గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షులుబానోతు రామకోటి నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు జనాభా దామాషా ప్రకారం మేమంతా మందిమో మాకంతా వాటా కావాలని అనేక సంవత్సరాలుగా బీజేపీ అనేక రకాలైన పోరాటాలు చేస్తూ రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్చేశారు. రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్చేస్తున్నా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా అనిపించడం లేదని, జీవోనంబర్ 167ద్వారా గత ప్రభుత్వాలు గిరిజనులకు నాలుగునుంచి ఆరు శాతానికి పెంచడం జరిగిందని, గిరిజన జాతికి జరుగుతున్న అన్యాయాన్ని తెలంగాణ సీఎం గుర్తించి ఉండి ఉంటే ఎప్పుడో నూతన జీవో ద్వారా రాష్ట్రం ఏర్పడినప్పుడే బిల్లు పెట్టి ఆమోదం చేసేవారన్నారు. ఈ రోజు రాష్ట్రం ఏర్పాటై ఎనిమిదేళ్లు అయినా గిరిజన బిడ్డలకు అన్నిరకాలపై విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాలలో నష్టపోతూనే ఉన్నారని, గిరిజన రిజర్వేషన్ పెంచుకునేందుకు కేంద్రం అనుమతి అవసరం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులరిజర్వేషన్ ఇవ్వకూడదని నిర్లక్ష్యవైఖరి మోసపూరిత ఆలోచనతో ముస్లిం మైనార్టీకి సంబంధించిన బీసీ-ఈ బిల్లు తెరపైకి తీసుకొచ్చి గిరిజనులకు అన్యాయం చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన మోర్చ ఉపాధ్యక్షుల దేవరాయ ఎల్లయ్య, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడరమేష్, తిరుపతి, మదు, వెంకన్న, నరేష్నాయక్, క్రాంతికుమార్, నాగరాజు, పవన్ పాల్గొన్నారు.

## అడవికేశ్వాపూర్ గ్రామానికి బస్సౌకర్యం కల్పించాలి



**జనగామ, ఆగస్టు8, ప్రభాతవార్త:** జనగామ మండలంలోని అడవికేశ్వాపూర్ గ్రామానికి బస్సౌకర్యంకల్పించాలని డిమాండ్చేస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ డిపో మేనేజర్కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం మాట్లాడుతూ బస్సౌకర్యం లేని కారణంగా పట్టణ ప్రాంతంలో మోడల్స్కూల్కు వెళ్లే విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని అన్నారు. ప్రతీరోజు ఉదయం, సాయంత్రం బస్సౌకర్యాన్ని వయా ఎర్రగొల్లపహాడ్ మీగా నడుపుతూ విద్యార్థులు, ప్రజలకు ప్రయాణ సౌకర్యం ఉంటుందన్నారు. తక్షణమే బస్సౌకర్యం కల్పించి విద్యార్థుల సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అంజలి, తరుణ్నాయక్, యాకు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్ కార్యాలయం ముందు వీఆర్ఏల నిరసన



**దేవరుప్పుల, ఆగస్టు8, ప్రభాతవార్త:** దేవరుప్పుల మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏల నిరవధిక సమ్మె సోమవారం 15వ రోజుకు చేరింది. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న వీఆర్ఏల నిరవధిక సమ్మెలో భాగంగా మండలకేంద్రంలో వీఆర్ఏలు కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, పేస్కేల్, జీవో వెంటనే జారీచేసి అమలు చేయాలని, 55ఏళ్లునిండిన వారికుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్ఏ జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

## వీఆర్ఏలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కేసీఆర్ ప్రభుత్వం

**జఫర్గడ్, ఆగస్టు8, ప్రభాతవార్త:** వీఆర్ఏలు 15రోజులుగా నిరవధిక సమ్మెచేస్తున్నా వారిపట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నదని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మండల పార్టీ కార్యదర్శి జువారి రమేష్ అన్నారు. మండలకేంద్రంలో సమ్మెచేస్తున్న వీఆర్ఏలకు సంఘీభావం ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 15రోజులుగా నిరవధిక సమ్మెచేస్తుంటే కనీసం స్పందించక పోవడం సిగ్గుచేటన్నారు. వీఆర్ఏలపై కేసీఆర్ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ ను చూపుతుందన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి మాట తప్పినా కేసీఆర్ నయవంచక విధానాల వల్ల ఉద్యోగ భద్రత లేకుండా కుటుంబాన్ని పోషించుకునే స్తోమత మాకు లేదని సమ్మెచేస్తుంటే కనీసం వారి వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం శోచనీయం అన్నారు. ఇప్పటికైనా వారి సమస్యలు పరిష్కరించకపోతే కమ్యూనిస్టు పార్టీ వీఆర్ఏలను ఏకం చేసిఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మేకల వెంకటేశ్వర్లు, జేఏసీ చైర్మన్ నాయకులు ఎర్ర రవి, కుల్లా కర్ణాకర్, చీపురు క్రిష్ణ, డి.నరేందర్, రమేష్ పాల్గొన్నారు.



## దుర్గామాతకు పూజలు నిర్వహించిన మాజీ మార్కెట్ చైర్మన్

**జఫర్గడ్, ఆగస్టు8, ప్రభాతవార్త:** జఫర్గడ్ మండలంలోని తమ్మడపల్లి(జి) గ్రామంలో గల దుర్గామాతకు మాజీ మార్కెట్ చైర్మన్,జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు అన్నం బ్రహ్మారెడ్డి ప్రత్యేకపూజలు నిర్వహించారు. శివమాల ధరించి భారత్ భగవాన్ స్మరణ యాత్రలో భాగంగా భారత భూభాగంలోని వివిధ పుణ్యక్షేత్రాలు, శక్తిపీఠాలను, జ్యోతిర్లింగాలను దర్శించుకుని వారి స్వగ్రామమైన జఫర్గడ్ మండలం తమ్మడపల్లి గ్రామంలోని శ్రీదుర్గామాతకు ప్రత్యేక పూజ నిర్వహించి ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలతో సుఖంగా ఉండాలని కోరుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్మ, అశోక్, ఉపసర్పంచ్ షరీఫ్, టీఆర్ఎస్పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి..

### -కనీస వేతనం రూ.19,500 చెల్లించాలి

### -పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకుల డిమాండ్



**మల్హర్‌రావు, ఆగస్టు 8, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న సిబ్బంది యొక్క సమస్యలు పరిష్కరించాలని మండల పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ సిబ్బందితో కలిసి ఎంపిడిఓ నరసింహామూర్తికి వినతిని సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న సిబ్బంది పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని, ప్రభుత్వం అన్ని శాఖలలో పని చేస్తున్న పర్మినెంటు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, సెర్ఫ్ ఉద్యోగులకు అన్ని శాఖలలో పని చేస్తున్న వారికి జీఓ నెం.60,64 ప్రకారం 30శాతం జీతాలు పెంచి గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న సిబ్బంది జీతాలు పెంచకపోవడం దారుణమన్నారు. పంచాయతీల్లో పని చేస్తున్న సిబ్బందికి కనీస వేతనం రూ.19,500 చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామాల్లో పని చేస్తున్న పంచాయతీ కారోబర్లు 51జీఓ రాక ముందు ఇంటి పన్నులు, నల్ల పన్నులు వసూలు చేయడంతో పాటు పంచాయతీలోని అన్ని రాకర్డులను రాయడం, ఉపాధి హామీ పనులు పర్యవేక్షణ చేయడం తదితర పనులను పెన్ను పట్టి రాసే కారోబర్ జీఓ 51 ద్వారా అన్ని పనులు చేయవలసిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో కొందరు కారోబర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామ కారోబర్లను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శిగా గుర్తించాలని కోరారు. లేదా మల్టీ పర్పస్ వర్కర్ నుండి తొలగించుటకు నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే జీఓ నెంబర్ 51ని సవరిస్తూ పంచాయతీ సిబ్బంది యొక్క ఎవరి కేటగిరిలో వారికి కారోబర్లు, పంప్ ఆపరేటర్లు, డ్రైవర్లు, ఎలక్ట్రీషియన్, సఫాయి తదితర పనుల్లో ఉన్న వారికి ఆపనుల్లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పంచాయతీ కార్మికులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన ఎస్కడే రూ.20లక్షలు ఇన్సూరెన్స్ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఎనిమిది గంటల పని విధానం అమలు చేసి ఆదివారం సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, గౌరవ అధ్యక్షులు ఎండి హజ్మత్ ఆలీ, కారోబర్లు కుమార్, పాష, తిరుపతి, పంచాయతీ సిబ్బంది మొగిలి, సమ్మయ్య, లక్ష్మీ మరియు అన్ని గ్రామాల్లోని పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




## స్వచ్ఛంధ రక్తదానానికి యువత ముందుకు రావాలి

### కొయ్యూర్ ఎస్ఐ తనుగుల సత్యనారాయణ



**మల్హర్‌రావు, ఆగస్టు 8, ప్రభాతవార్త**

భారతదేశ 75 వసంతాల స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా ఈనెల ఆగష్టు 17వ తేదిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించే రక్తదాన శిభిరంలో యువత స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కొయ్యూర్ ఎస్ఐ తనుగుల సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..మండలంలోని ఆయా గ్రామాల్లోని ఆసక్తి కలిగిన యువత నేటి నుంచి ఈనెల 16వరకు వారి యొక్క పేర్లను కొయ్యూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసుకుని స్వచ్ఛంధ రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ముంపు బాధితులకు శాశ్వత నివాసాలు కల్పించాలి

### ఆర్డీఓకు వినతిని అందజేసిన ముంపు బాధితులు



**మహదేవపూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త**

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామ పంచాయతీ పరిధిలోని 12వ వార్డు పూస్కుపల్లి గ్రామానికి చెందిన 52కుటుంబాల ప్రజలు లోతట్టు ప్రాంతం అయినందున ప్రత ఇసంవత్సరం చిన్నపాటి వరదకు మరియు మేడిగడ్డ బ్యాక్ వాటర్ వలన నివాస గృహలు మరియు పంట భూములు పూర్తిగా ముంపునకు గురౌతున్నాయని భూపాలపల్లి ఆర్డీఓకు సోమవారం ముంపు బాధితులు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రస్తుతం గత నెలలె కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా ముంపునకు గురై బాహ్య ప్రపంచంతో సంబంధాలు పూర్తిగా తెగిపోయి భయంభయంగా బ్రతుకుతున్న సందర్భంలో ప్రభుత్వం ఎన్‌డిఆర్ఎఫ్ బృందం సహకారంతో కాళేశ్వరం గ్రామంలోని పునరావాస కేంద్రానికి తరలించినట్లు తెలిపారు. దీంతో ఇకముందు కూడా తమ గ్రామమైన పూసుకుపల్లి గ్రామంలో నివసించేందుకు ఎలాంటి అవకాశ: లేకుండా పోయిందని తెలిపారు. కావున వెంటనే స్పందించి ప్రభుత్వం నుండి కాళేశ్వరం గ్రామంలో శాశ్వత నివాస స్థలములు మరియు గృహములు నిర్మింపజేసి ఇప్పించాలని మరియు కోతకు గురై వేసిన పంటలు పూర్తిగా చెడిపోయినందున నష్ట పరిహారం ఇప్పించి ఆదుకోవాలని ఆర్డీఓకు విన్నవించుకున్నారు.

## ప్రతి ఇంటికి జాతీయ జెండాను ఎగుర వేయాలి

**పలిమెల, ఆగస్టు 8, ప్రభాతవార్త**

స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం ప్రారంభోత్సవం కార్యక్రమం సందర్భంగా పలిమెల ఎంపిడిఓ ప్రకాష్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులకు వివరించారు. ఈనెల 21వరకు కార్యక్రమాలు కలవని కావున వాటినన్నింటిని తప్పకుండా పాటించాలని తెలిపారు. గ్రామ పంచాయతీలకు జాతీయ జెండాలను అప్పగించి వాటిని ప్రతి ఇంటికి ఇచ్చి ఫ్లాగ్ కోడ్‌ని పాటిస్తూ ఆగష్టు 15, 16 మరియు 17వ తేదీలలో ఎగుర వేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏపిఓ సునీత, మండల పరిషత్ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## వీఆర్ఏల దీక్షకు ప్రజా సంఘాల మద్దతు..

### 15వ రోజుకు చేరిన వీఆర్ఏల నిరవధిక సమ్మె



**కాటారం, ఆగస్టు 8, ప్రభాతవార్త**

వీఆర్ఏలు చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారంతో 15వ రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం వీఆర్ఏలు చేపడుతున్న నిరవధిక సమ్మెకు ఇప్పటికే పలువురు సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు. సోమవారం వీఆర్ఏలు చేపడుతున్న దీక్ష శిభిరం వద్ద ప్రజా సంఘాల నాయకులు సంఘీభావంతో పాటు మద్దతు ప్రకటించి మాట్లాడారు.సిఎం అసెంబ్లీ, ప్రగతి భవన్ సాక్షిగా వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని నినాదించారు. గత కొన్ని రోజులుగా వీఆర్ఏలు చేపడుతున్న నిరవధిక సమ్మెతో ప్రభుత్వానికి గాని, పాలకులకు గానీ ఇసుమంత చలనం లేకుండా ఉండడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దునిద్ర వీడి వీఆర్ఏల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈనిరవధిక దీక్షలో వీఆర్ఏల జిల్లా జాక్ కో-ఛైర్మన్ బందెల జితేందర్, మండల ఛైర్మన్ పట్టి లక్ష్మయ్య, కో-ఛైర్మన్ బౌతు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పప్పుల రాజేశ్వర్, కన్వీనర్ గజ్జెల సమ్మయ్య మరియు వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### -జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ మడే సత్యనారాయణ

**పలిమెల, ఆగస్టు 8, ప్రభాతవార్త**



నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహదేవపూర్ మండలకేంద్రంలోని కొమురం భీం ప్రాంగణంలో నిర్వహించే అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమానికి ఆదివాసీ ప్రజలు, ఆనయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసీ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ మడే సత్యనారాయణ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు.

## బాధితున్ని పరామర్శించిన పుట్ట మధు



**మహదేవపూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త**

మహదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామానికి చెందిన మడక బాపును హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. వారితో పాటు కాటారం సింగిల్ విండో ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి ఉన్నారు.

## హలో మాల..ఛలో ఢిల్లీ ప్రతుల ఆవిష్కరణ



**మహదేవపూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త**

మహదేవపూర్ మండలకేంద్రంలోని ఐబి గెస్ట్ హౌజ్‌లో సోమవారం హలో మాల ఛలో ఢిల్లీ గోడ ప్రతులను జాతీయ అధ్యక్షులు గోళ్ల అరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు పసుల రామ్మూర్తి, బందెల యాదలక్ష్మీ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రాజబాపు, జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగు శేఖర్ ఆధ్వర్యంలో గోడ ప్రతులను ఆవిష్కరింపజేశారు. అదేవిధంగా రేపు జంతర్ మంతర్ వద్ద నిరసన ధర్నా ఉందని కావున తెలంగాణలోని మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నేటి నుండి కాంగ్రెస్ పాదయాత్ర..

### -విజయవంతం చేయాలని పిలుపు

**పలిమెల, ఆగస్టు 8, ప్రభాతవార్త**

నేటి నుండి పలిమెల మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రను నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుండెబోయిన చిన్నన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దందేర రాజేందర్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు.

## జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఏఐఎస్ఎఫ్ మహాసభలను విజయవంతం చేయాలి



**భూపాలపల్లి, ఆగస్టు08, ప్రభాతవార్త**

ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా సమితి సభ్యులు నేరేళ్ల జోసప్ కోరారు. పట్టణంలోని మూడవ జిల్లా మహాసభ ఈనెల 9వ తేదీన రావినారాయణరెడ్డి భవన్‌లో నిర్వహించనున్నందున జిల్లాలోని 11 మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెట్టు అనిల్, కిరణ్, పోతుల పవన్, సాయి, చందు, రాజేష్, రాజు, కృష్ణ పాల్గోన్నారు.

## కొంపల్లిలో మెడికల్ క్యాంపు



**భూపాలపల్లి, ఆగస్టు08, ప్రభాతవార్త**

భూపాలపల్లి మండలంలోని కొంపల్లి గ్రామంలో సోమవారం పిహెచ్‌సి ఆద్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కార్తీక్ సుమారు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అప్తాల్మిక్ ఆఫీసర్ సత్యనారాయణ, హెల్త్ అసిస్టెంట్ రావుల శ్యాం ప్రసాద్, ఏఎన్ఎం స్వేత పాల్గోన్నారు.

## వేడుకలు ఘనంగా నిర్వహించాలి



**భూపాలపల్లి, ఆగస్టు08, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలో స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని సింగరేణి జీఎం మల్లెల సుబ్బారావు అన్నారు. స్థానిక జీఎం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటింటా పథకాల పండుగ కార్యక్రమంలో భాగంగా ఈనెల 10 నుండి 13 వరకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా ర్యాలీలు, వ్యాసరచన, ముగ్గులు పలురకాల పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం విజయప్రసాద్, ఏజిఎం రామలింగం, ఎస్ఈ బాలరాజు, డిజిఎం కవీంద్ర, ఏఎస్ఓ బచ్చ రవీందర్, డాక్టర్ పద్మజ, ఫైనాన్స్ మేనేజర్ అనురాధ, అధికార ప్రతినిధి అజ్మీర తుకారం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్యాంప్రసాద్ పాల్గోన్నారు.

## వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న జెడ్పీ చైర్‌ఫర్సన్ శ్రీహర్షిణీ-రాకేష్

**ప్రభాతవార్త ప్రతినిది, జయశంకర్ భూపాలపల్లి**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాల మేరకు స్వాతంత్ర్య వజ్రోత్సవ కార్యక్రమానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ చైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మండలాల జెడ్పీటీసీలు, జిల్లా పరిషత్ అధికారులు ముఖ్యమంత్రి అధ్యక్షతన ప్రజాప్రతినిధులతో మాదాపూర్‌లోని హైటెక్స్ లో జరుగుతన్న ముఖాముఖి కార్యక్రమానికి జిల్లా ప్రజాప్రతినిధుల బృందానికి అధ్యక్షతన జెడ్పీ చైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ వహించారు. ఈకార్యక్రమంలో జెడ్పీ సిఈఓ ఎన్. శోభారాణీ, జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్, జిల్లాలోని అన్ని మండలాల జెడ్పీటీసీలు, ఎంపిపిలు, అధికారులు పాల్గొన్నారు.





## అంగరంగ వైభవంగా పీర్ల ఊరేగింపు

**రేగొండ, ఆగష్టు 8, ప్రభాతవార్త**

అంగరంగ వైభవంగా నిజాంపల్లి పీరీల ఊరేగింపు కొనసాగుతూ ఇంటింటికి భక్తులు అందించే కుడుకల బెల్లం కానుకగా స్వీకరిస్తూ గ్రామంలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఊరేగింపు నిర్వహించారు. అదేవిధంగా గోరికొత్తపల్లి జాతర ప్రాంగణంలో గుండంలో కాల్చడం వల్ల పెద్ద ఎత్తున మంటలు రేగి ప్రతి ఒక్కరికి ఆనందాన్ని కలిగించే విధంగా ఉంటుందని తెలిపారు. జాతర కార్యక్రమానికి చుట్ట పక్కల గ్రామాలైనటువంటి కొప్పుల, నిజాంపల్లి, గాంధీనగర్, జగ్గయ్యపేట, సుల్తాన్‌పూర్ పలు గ్రామాల నుండి సుమారు వేలాది మంది భక్తులు వచ్చి దర్శించుకుంటారని, వారి కోరిన కోరికలను అల్లా దయవల్ల నెరవేరుతాయని వారి నమ్మకంతో జాతర



వైభవంగా కొనసాగుతుందని తెలిపారు.

## యామజమాన్య పద్ధతులను అవలంభించుకోవాలి

### పియు అసిస్టెంట్ మేనేజర్ అక్కల రమేష్



**రేగొండ, ఆగష్టు 8, ప్రభాతవార్త**

పత్తి పంటలో సమగ్ర సస్యరక్షణ యాజమాన్య పద్ధతులు అవలంభించడం వల్ల నాణ్యమైన పత్తి దిగుబడులు సాధించవచ్చునని మారి స్వచ్చంధ సంస్థ అసిస్టెంట్ పియు మేనేజర్ అక్కల రమేష్ అన్నారు. డబ్ల్యు డబ్ల్యు ఎఫ్ ఆర్థిక సహకరాంతో న్విహిస్తున్న భారత సుస్థిరపత్తి యాజమాన్య పథకంలో భాగంగా మారి స్వచ్చంధ సేవా సంస్థ మరియు ప్రజ్వల్ రైతుల ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో రమేష్ పాల్గొని మాట్లాడారు. వెంకటేశ్వర్లపల్లి, జగ్గయ్యపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై మాట్లాడుతూ. రైతులందరూ(బిసిఐ) బెటర్ కాటన్ ఇనిషియేటివ్ ప్రాజెక్టు ద్వారా ప్రతి ఒక్క రైతు పత్తి సుస్థిర యాజమాన్య పద్ధతులను అవలంభించడం వల్ల నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చునన్నారు. అకాల వర్షానికి పత్తి పంటలు నీరు నిల్వ ఉండడం వల్ల పత్తి మొక్కలకు శ్వాసక్రియ అందక పత్తి మొక్కలు ఎర్రబబడం వల్లే ఎదిగే అవకాశం లేకుండాపోతుందని సూచించారు. దీనికిగాను రైతులందరూ తప్పకుండా ఆచరించాల్సిన పద్ధతులైన, పంటలోకి నీరును బయటకు పంపించే విధంగా కాలువలను ఏర్పాటు చేసుకోవాలని, అదేవిధంగా పత్తి మొక్కలను నత్రజనిని అందించాలంటే భూమి ద్వారా తీసుకోకుండా పైపాటు పిచికారి చేయాలని సూచించారు. వీటివల్ల పత్తి పత్ర హరితం ద్వారా శ్వాస తీసుకుని ఎదుగుదలకు ఉపయోగపడుతుందని అన్నారు. అంతుకాకుండా రైతులందరూ విచ్చలవిడిగా రసాయానిక పురుగుమందులను కలిపి పిచికారి చేయొద్దని సూచించారు. ఒకే గ్రూపుకు చెందినటువంటి పురుగుమందులను పిచికారి చేయడం వల్ల పురుగుకి వ్యాధి నిరోధక శక్తిని తగ్గదని సూచించారు. కావున రైతులందరూ ఒకే గ్రూపుకు చెందినటువంటి పురుగు మందులు మాత్రమే పిచికారి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎల్జి గ్రూప్ రైతులు మరియు క్షేత్ర సిబ్బంది తోటకూరి సుజాత, లాంచని రమాదేవి, పల్నాటి రాంబాబు, మహ్మద్ చాంద్ పాషా, దీప, దేవులపల్లి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**నల్లబెల్లి, ఆగష్టు 8, ప్రభాతవార్త**

మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన ఓ ప్రైవేటు సీనియర్ ఉపాధ్యాయులు ఈర్లచక్ర పాణి ఇటీవల మృతిచెందగా ఆ కుటుంబానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసాం స్థానిక కాంగ్రెస్ నాయకులు 7116 రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, స్థానిక ఉపసర్పంచ్ వడ్లూరి రమేష్, ఎస్సీ సెల్ కో కన్వీనర్ భూంపెల్లి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కొలిపాక పైడి, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు పోగుల కుమార్, విద్యా కమిటీ చైర్మన్ కొడూరి



రాజసాహెబ్, వార్డు సభ్యులు సుద్ద స్వామి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిదవ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ రిలేదీక్షలు

**పాలకుర్తి, ఆగస్టు8, ప్రభాతవార్త:**

పాలకుర్తి మండలకేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు రిలే నిరాహారదీక్షలు సోమవారముకు ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. ఏబీసీడీ వర్గీకరణ లక్ష్యసాధనలో భాగంగా ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జడ్పీ యాదగిరిస్వామి మాదిగ, దండు రామచంద్ర మాదిగ, లక్ష్మీ, ఎల్లమ్మ, చింత రాములు, గాయాల యాకయ్య, రవీందర్, మురళి, యాకన్న తదితరులు రిలే దీక్షలో పాల్గొన్నారు.



# ప్రజల సొమ్మును చౌకగా కార్పోరేటర్లకు కట్టబెడుతున్న మోడీ

**- సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారధి**

*మరిపెడ, ఆగస్టు 08, ప్రభాతవార్త:*

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజల సొమ్మును చౌకగా కార్పోరేటర్లకు కట్టబెడుతున్నందున ప్రజలు ఆయనకు తగిన గుణపాఠం చెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారధి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలోని భార్గవ్ ఫంక్షన్ హాలులో సిపిఐ మరిపెడ పట్టణాధ్యక్షులు ఎండి రషీద్ అధ్యక్షతన మండల 9వ మహాసభను నిర్వహించగా ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ భారత ప్రభుత్వానికి లాభాలు అర్జించే ఎల్ఐసి, రైల్వే, బొగ్గుగనులు లాంటి వాటిని చౌకగా కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలకు త్వరలో గద్దె దించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, పోగుల శ్రీనివాస్ గౌడ్, మారగాని బాలకృష్ణ, నారాయణ, వెంకన్న, యాకన్న, అంజి, పాల్గొన్నారు.



## ఆపద్బాంధవుడు కేసీఆర్

*మరిపెడ, ఆగస్టు 08, ప్రభాతవార్త:*

చేనేత కార్మికుల బాంధవుడిగా సిఎం కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెట్టారని మరిపెడ పట్టణ పద్మశాలీల అధ్యక్షులు ఊరుకొండ శ్రీనివాస్, యువజన అధ్యక్షులు దిగజర్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్అండ్బి అతిధి గృహం ముందు మండల చేనేత కార్మికుల ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్ చేనేత కార్మికులకు చేనేత భీమా ప్రకటించినందున ఆయన చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత కార్మికుల కష్టాలు తీర్చిన మహోన్నత నేత కేసీఆర్ అయినందున 50 సం॥లకే చేనేత కార్మికులకు ఫెన్షన్ అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దిగజర్ల ముఖేష్, కె. లింగయ్య, వి.రమేష్, రామ్మూర్తి, సతీష్, పట్టాభి, పాల్గొన్నారు.



## గ్రామాలలో ఆరోగ్య క్యాంపులు ఏర్పాటుచేయాలి

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 08, ప్రభాతవార్త:*

వర్షాకాలం ప్రారంభమై కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గ్రామాలలో ఆరోగ్య క్యాంపులు ఏర్పాటుచేయాలని ప్రగతి శీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి కార్యాలయంలోని అధికారికి వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఆరోగ్య క్యాంపులు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండు చేశారు. వైద్యులతో పాటు సిబ్బంది సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ ఆసుపత్రిలో అనవసరమైన పరీక్షలు, అవసరం లేని ఆపరేషన్లు ఇష్టానుసారంగా చేస్తూ అధిక మొత్తంలో డబ్బులను లాగుతున్నారన్నారు. ఇలాంటి విషయంలో అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, శ్రీనివాస్, మురళి, శ్రీకాంత్, మహబూబ్ పాషా, తదితరులు ఉన్నారు.




## ఇనుగుర్తి మండలంలో మా గ్రామాన్ని చేర్చాలి

**- కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టిన గ్రామస్తులు**

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 08, ప్రభాతవార్త:*

ఇటీవల జిల్లాలోని నూతనంగా ఏర్పడిన ఇనుగుర్తి మండలంలో మేచరాజుపల్లి గ్రామాన్ని చేర్చాలని కోరుతూ సోమవారం గ్రామం నుండి మహబూబాబాద్ జిల్లా కేంద్రం వరకు ర్యాలీగా వచ్చి కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామం నెల్లికుదురు మండలంలో ఉండడం వలన 16 కిలోమీటర్లు వివిధ పనుల కోసం పోవలసి వస్తుందని, కొత్తగా ఏర్పడిన ఇనుగుర్తి మండలం మా గ్రామానికి 4 కిలోమీటర్ల దూరం ఉందని ఇనుగుర్తే మాకు అన్నిరకాల సౌకర్యంగా ఉంటుందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మేచరాజుపల్లి గ్రామాన్ని నెల్లికుదురు మండలం నుండి తొలగించి ఇనుగుర్తి మండలంలో కలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఆజాద్ కీ అమృత్ మహోత్సవం

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 08, ప్రభాతవార్త:*

ప్రధాని పిలుపు మేరకు భారత తపాలాశాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ తపాలా శాఖ పరిధిలోని సిబ్బంది వరంగల్ డివిజన్ సూపరింటెండెంట్ కె. రఘునంద స్వామి ఆదేశాల మేరకు మహబూబాబాద్ సబ్ డివిజన్ ఏఎస్పీ ఎల్. సైదానాయక్ సిబ్బందులతో కలిసి సోమవారం జిల్లా కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం నుండి తపాలా శాఖ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రఘునందస్వామి మాట్లాడుతూ ఆజాద్ కీ అమృత్ మహోత్సవంలో భాగంగా భారతదేశానికి 75 సంవత్సరాల స్వతంత్ర వేడుకల్లో భాగంగా ప్రతి ఇంటికి జాతీయ జెండాను పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. దీనివల్ల ఉద్యోగులు, ప్రజలలో జాతీయ భావం పెంపొందించి జాతీయ సమైక్యతను కాపాడాలని ప్రతి జాతీయ జెండాకు 25 రూపాయలు చెల్లిస్తే తపాలా శాఖ కార్యాలయంలో జెండాను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తపాలాశాఖాధికారులు రాంచందర్, తోట సుధాకర్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.






## ముదిరాజ్‌ల ఐక్యతను చాటి చెప్పాలి

**- ముదిరాజ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్**

*దంతాలపల్లి, ఆగస్టు 08, ప్రభాతవార్త:*

గ్రామ, పట్టణ ప్రాంతాలలో ముదిరాజ్ ఐక్యతను చాటి చెప్పాలని ముదిరాజ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌ల ఐక్యత చాటి చెప్పే మెపా ద్వారా విద్య, ఉద్యోగ సాధికారితతో పాటు ముదిరాజ్‌ల జీవనశైలిపై గ్రామ స్థాయిలో గడపగడపకు వెళ్లి ముదిరాజ్‌ల సమస్యలను తెలుసుకోవాలన్నారు. మహిళా సాధికారికత, బాల్య వివాహాల నిర్మూలన, ముదిరాజ్ వీరుల చరిత్ర, సొసైటీలో ఎదుర్కొంటున్న సమస్యలను ముదిరాజ్‌లందరూ ఐక్యంగా ఉండి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిల్ల నిరంజన్, పులిగుజ్జుల మధు, చిల్ల బాలరాజు, రాంనారాయణ, ఉన్నారు.



## ప్రాధమిక వైద్యాధికారిగా డా॥ రవి

*మరిపెడ, ఆగస్టు 08, ప్రభాతవార్త:*

మరిపెడ ప్రాధమిక వైద్యాధికారిగా డా॥ గుగులోతు రవి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన డా॥ అరుణాదేవిని విధుల పట్ల నిర్లక్ష్యం వహించిందన్న ఆరోపణలపై జిల్లా వైద్యాధికారి డా॥ హరీష్ రాజ్ సస్పెన్షన్ వేటు వేశారు. చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామంలోని ప్రాధమిక వైద్యశాల యందు విధులు నిర్వహించిన డా॥ రవిని మరిపెడ ప్రాధమిక వైద్యాధికారిగా నియమింపచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నిరంతరం సేవ చేస్తానన్నారు. రోగులు ప్రైవేట్ దావఖానలోకి వెళ్లకుండా ప్రభుత్వ దావఖానాలకు వచ్చి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## పోడు భూములకు పట్టాలివ్వాలని ఛలో ప్రగతి భవనం

*చిన్నగూడూరు, ఆగస్టు 08, ప్రభాతవార్త:*

గిరిజనులపై అటవీశాఖ అధికారులు చేస్తున్న దాడులు ఆపాలని, పోడు భూములకు పట్టాలివ్వాలని, నేడు ఛలో ప్రగతి భవనం ముట్టడి చేయాలని సేవాలాల్ సేన మండలాధ్యక్షులు బానోత్ రవీందర్ నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆయన మాట్లాడుతూ తరతరాలుగా పోడు భూములను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న రైతులపై ప్రభుత్వం అటవీ శాఖాధికారులతో దాడులు చేస్తూ అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని అందుకే ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, నరేష్, రవి, వీరన్న, మాలు, చిరంజీవి, తదితరులు ఉన్నారు.



# పొదుపు దిశలో బలోపేతం కావాలి : ఎంపిపి



నెల్లికుదురు , ఆగష్టు 8,ప్రభాతవార్త

మహిళా సంఘాలు ఆర్థిక ఎదుగుదల దిశలో బలోపేతం కావాలని స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని మయూరి మండల సమాఖ్య భవనంలో 13 వార్షిక మహాసభను అధ్యక్షులు కోమలత అధ్యక్షన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మహిళా సంఘాలు పొదుపులో ముందండాలన్నారు. బ్యాంక్‌ల నుండి రుణాలు తీసుకున్న శ్రద్దతొనే రుణాలను చెల్లించడం ముఖ్యమైన బాద్యత గుర్తించుకోవాలన్నారు. రుణాలు చెల్లించడం నెల్లికుదురు మండలాన్ని జిల్లాలో మొదటి స్థానంలో నిలుపాలని,అదే క్రమంలో మహిళా సంఘాల ద్వార తీసుకున్న రుణాలను పొదుపుగా వాడుకుని వారివారి కుటుంబాలను ఆర్థికంగా ఎదుగదల దిశలో ముందుకుపోవాలని సూచించారు. అనంతరం సమావేశానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన ఎంపిపి, ఎంపిడిఓ, ఎస్సై, స్థానిక సర్పంచ్ యాదగిరిరెడ్డికి సంఘం పక్షాన శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, ఎంపిడిఓ శేషాద్రీ, స్థానిక ఎస్సై పత్తిపాక జితేందర్, వెలుగు ఏపిఎం సంగ ఉపేందర్, సిసిలు మహేందర్, పుల్లయ్య, రామానుజం, వెంకటేశ్వర్లు, సురేష్, పద్మలతోపాటు విఓఏలు బిర్రు యాకయ్య, నజిహత్‌బేగం, హైమావతిలతోపాటు విఓఏలు, విఓఏల అధ్యక్ష, కార్యదర్శులు పలువురు పాల్గొన్నారు.

### మూయూరి మండల సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక : ఏపిఎం ఉపేందర్

మూయూరి మండల సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నికను 13వ వార్షిక మహాసభ అనంతరం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు స్థానిక ఏపిఎం సంగ ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా వివరాలను వెల్లడిస్తూ... మండల సమాఖ్య అధ్యక్షురాలుగా కవిత ( మేచరాజుపెల్లి), కార్యదర్శిగా సునిత (బ్రాహ్మణకొత్తపెల్లి), కోశాధికారిగా మంగ (జామతండ), ఉపాధ్యక్షురాలుగా శ్రీలత (రావిరాల), సహాయ కార్యదర్శిగా యాకమ్మ (సీతరాంపురం), కోఆప్షన్ సభ్యులుగా సంధ్యను ఎన్నుకున్నట్లు తెలిపారు.

# వీఆర్ఏల డిమాండ్లు నెరవేర్చాలి

చెన్నారావుపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త

న్యాయపరమైన వీఆర్ఏల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు కంచ దూడయ్య అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఏలు చేపట్టిన సమ్మెకు పంచాయతీ కార్మికులు సోమవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్షం రోజుల నుండి సమ్మె కొనసాగుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. వేతనాలు లేక వీఆర్ఏలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డిమాండ్లు నెరవేర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గర్నెపెల్లి రాజు, బాబు, రాజేందర్, పూల్‌సింగ్, అశోక్, శ్యామ్, వీఆర్ఏలు శీలం రాజు, గొల్లపెల్లి రాజశేఖర్, చాగంటి శివకోటి, కోరె శోభారాణి, పడిదెం సునిల్, మండల నర్సింహ స్వామి, పడిదెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సంఘం శరణం గచ్చామి నాటిక ప్రదర్శన కరపత్ర ఆవిష్కరణ



నర్సంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త

9న సంఘం శరణం గచ్చామి నాటిక ప్రదర్శన కార్యక్రమం సందర్భంగా సోమవారం అందుకు సంబందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. స్థానిక నర్సంపేట ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు రిలే నిరాహార దీక్షలు 17వ రోజు చేరుకున్న సందర్భంగా సభాధ్యక్షులుగా బాబురాజు యాదవ్ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఆవిష్కరణ అనంతరం కరపత్రాన్ని ఉద్దేశించి అందే రవి దళిత బలహీన వర్గాల రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ ఆగస్టు 9న సంఘం శరణం గచ్చామి నాటిక ప్రదర్శన నర్సంపేటలోని సీటీజన్ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 9న సాయంత్రం మంగళవారం 5:30 గంటలకు నవభారత నిర్మాత ప్రపంచ భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం ,ఆశయ లక్ష్యాలపై కళారూపం నృత్య ప్రదర్శన,వారి ఆశయ లక్ష్యసాదన భాగంగా హైదరాబాద్‌కు చెందిన అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారిచే సంఘం శరణం గచ్చామి నృత ్య ప్రదర్శన నాటిక నిర్వహిస్తున్నట్లు అంబేద్కర్ చేసిన కృషి త్యాగం భావితరాలకు తెలియజేసేందుకు ఈ నాటికను ప్రదర్శిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డా.గోపి వరంగల్ జిల్లా కలెక్టర్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, నర్సంపేట ఆర్‌డిఓ పి పవన్ ఎమ్మార్వో వి రామ్మూర్తి , మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి, మున్సిపల్ చైర్మన్ గుంటి రజినీ కిషాన్ హాజరై ప్రారంభిస్తారు.కనుక నర్సంపేట నియోజకవర్గంలోని దళిత గిరిజన ఆదివాసి వెనుకబడిన కలాలు మైనార్టీలు అగ్రకుల పేదలు ప్రజలు ప్రజాస్వామిక వాదులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ ప్రతినిధులు జలగం రమేష్, గోలి స్వామి, శ్రీనివాస్, కొండపల్లి లావణ్య, మిట్టపల్లి రాధిక, మాలతి, అనిత, రామ సాయి, ఎరబ్రాబు, రాజు, యాకుబ్, వీరేశం, రాజన్న,ఉప్పన్న పాల్గొన్నారు.

## రామాలయం పాఠశాలలో జెండా తోరణాల ఆవిష్కరణ

నర్సంపేట, ఆగస్టు 8,ప్రభాతవార్త

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వాతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా నర్సంపేటలోని రామాలయం పాఠశాలలో అంగన్‌వాడి కేంద్రంలో జెండా తోరణాలు అలంకరించి జాతీయగీతం పాడి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వర్దెల్లి సతీష్‌కుమార్, ఉపాధ్యాయులు రవీందర్, అంగన్‌వాడి టీచర్ నల్లా భారతి, ఆయా సునీత, తల్లులు, పిల్లలు, పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన దొంతి

దుగ్గొండి, ఆగస్టు 8, ప్రభాతవార్త

మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన కుమారస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని సోమవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఆవుల నర్సింహారెడ్డి, బుడిగొండ సతీష్, నరిగె ప్రవీణ్, రాస చేరాలు, యాకయ్య, కుమారస్వామి, కొత్తపెల్లి తిరుపతి, బండారి రవీందర్, మల్లయ్య,మోహన్, నరేందర్, లింగయ్య,అశోక్, రవి, రాజేష్ పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## గ్రామ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి



పెద్దవంగర,ఆగష్టు 08, ప్రభాతవార్త

గ్రామ సిబ్బందులకు ఉద్యోగ భద్రత కల్పించాలని గ్రామ పంచాయితీ సిబ్బందుల మండల అధ్యక్షుడు కసారబోయిన కుమారస్వామి అన్నారు.మండలంలోని గ్రామ సిబ్బందులు సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి ఎంపిడివో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఇంచార్జి ఎంపివో జగదీష్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు,విద్య,వైద్యా ఖర్చులు,ఇతర ఆర్థిక భారాలను దృష్టిలో పెట్టుకుని వెంటనే గ్రామ పంచాయితీ సిబ్బందులకు 11వ పిఆర్‌పిని అమలు చేసి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్ కలెక్టర్‌లకు ప్రత్యేక స్టేటష్ ఇచ్చి పంచాయితీ అసిస్టెంట్‌గా నియమించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు పది లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షుడు జాటోతు సుమన్, కార్యదర్శి పార్శరాములు, సభ్యులు మధుకర్, రమేష్, రవి, శ్రీకాంత్, భిక్షపతి, సోమయ్య, వెంకటమ్మ, వెంకటయ్య, ఉప్పలయ్య, ఎల్లమ్మ, రేణుక, వెంకటసోములు, యాకయ్య, నర్సయ్య, యాకుబ్‌పాషా, సత్తర్, యాకమ్మ తదితరులు పాల్గోన్నారు

## విధుల్లో చేరిన ఫీల్డు అసిసెంట్లు

నర్సింహులపేట, ఆగష్ట 8,ప్రభాతవార్త

గత కొంత కాలంగా విధులకు దూరంగా ఉన్న ఫీల్టు అసిసెంట్లను ప్రభుత్వం తిరిగి విధుల్లోకి తీసుకొవడంతో సోమవారం ఫీల్డు అసిసెంట్లు విధులకు హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఫీల్డు అసిసెంట్ల సంఘం అధ్యక్షులు రాములు మాట్లాడుతూ... తమను గుర్తించి ప్రభుత్వం విధుల్లోకి తీసుకునేలా చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి కేసిఅర్,మం త్రి దయాకర్‌రావు, హరీష్‌రావు, ఎమ్మెల్యే రెడా ్యనాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌ఏలు మాణిక్యం, వీరన్న, లింగన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలి

దుగ్గొండి, ఆగస్టు 8, ప్రభాతవార్త

రైతులు విత్తనాలను విత్తే ముందు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని పైసెస్ డైరెక్టర్ విజ్ే ్ఞష అన్నారు. మండలంలోని గిర్నిబావిలో సోమవారం జయశంకర్ రైతు ఉత్పత్తి దారుల కంపెని పసుపుపై అవగాహనసదస్సు జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలను విత్తే ముందు విత్తనశుద్ధి చేసి విత్తితే ఎలాంటి చీడపీడలు దరిచేరవన్నారు. సుస్థిత వ్యవసాయంతో సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందాలన్నారు. రైతులు వ్యవసాయం సాగు చేసే ముందు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు తీసుకోవాలన్నారు. నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే మేలైన దిగుబడులు వస్తాయన్నారు. ప్రతి రైతు సంఘంలో సభ్యత్వం తీసుకోవాలన్నారు. పసుపు పంటలప సూచనలు సలహాలు వివరించారు. ఈ కార్యక్రమంలో పుచ్చకాయల కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, దేవేందర్, వీరస్వామి, ప్రభాకర్, శివ, మహేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## బుడగ జంగాలకు దళితబంధు వర్తింపచేయాలి

గార్ల, ఆగష్టు8 ప్రభాతవార్త:

పొట్టకూటి కోసం నిత్యం సంచార జీవనం చేస్తు కుటుంబాన్ని పోషించుకంటున్న బుడగ జంగాలకు అర్హులైన వారికి దళితబంధు పథకాన్ని వర్తింప చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బేడ బుడగ జంగాల సమస్యలను పరిష్కరించాలని కోరుతు ముల్కనూరు పంచాయితీకి చెందిన జంగాలతో కలిసి ర్యాలీగా బయలుదేరి స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ముల్కనూరు పంచాయితీ గుంపెళ్ళగూడెం, జంగాలపల్లి, ముల్కనూరు గ్రామాలలో సుమారు 300 కుటుంబాలు నివసిస్తు ఉపాధి అవకాశం లేక తరతరాలుగా సంచార జీవనం చేస్తు దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. నూతన పెన్షన్, రేషన్‌కార్డులు, గుర్తింపుకార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎటువంటి నిబంధనలు లేకుండా వారి పిల్లలకు ఎస్సి కులధృవీకరణ పత్రాలు అందించాలని, కాలనీలలో మంచినీటి, అంతర్గత సిసిరోడ్ల, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు వంగూరి పెద్దవెంకటేశ్వర్లు, కందునూరి ఈశ్వరలింగం, రేకంశ్రీను, జంగాల కులపెద్దలు చిన్నరాములు, భూతం వీరన్న, సాయిరాం, రమేష్, సమ్మయ్య, వీరన్న, కొండయ్య, రాంబాబు, వెంకటమల్లు, తదితరులున్నారు.

## ఏఐఎస్ఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 08, ప్రభాతవార్త:



ఇటీవల మహబూబాబాద్ జిల్లా అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) జిల్లా 3వ మహాసభలను జిల్లా కేంద్రంలో నిర్వహించారు. సోమవారం సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెలుగు శ్రావణ్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారథి, బి. అజయ్, రాష్ట్ర అధ్యక్షులు అశోక్, స్టాలిన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సంగ్రామ యాత్రను జయప్రదం చేయండి

తొర్రూరు, ఆగస్టు 08, ప్రభాతవార్త:

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేపట్టిన 3వ విడత ప్రజా సంగ్రామ యాత్రను జయప్రదం చేయాలని యాత్ర నియోజవర్గ ఇంచార్జి రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో బిజెపి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 14, 15, 16 తేదీలలో పాలకుర్తి నియోజక వర్గానికి ప్రజా సంగ్రామ యాత్రకు విచ్చేస్తున్నందున పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం నియంతృత్వ, నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకే ప్రజా సంగ్రామ యాత్ర చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాములు, నాయకులు దుబ్బ రాజశేఖర్, బొచ్చు సురేష్, బొమ్మనబోయిన సుధాకర్, చింత సృజన్, పైండ్ల రాజేష్, కాపు నవీన్, నూకల నవీన్, మచ్చా ఉదయ్, తదితరులు ఉన్నారు.



## భారత స్వతంత్ర్య వజ్రోత్సవాలకు ముస్తాబవుతున్న పాఠశాల

చిన్నగూడూరు, ఆగస్టు 08, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భారత స్వతంత్ర్య వజ్రోత్సవాలలో



భాగంగా సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఉపాధ్యాయులు ముస్తాబు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయుల త్యాగాలు, పోరాట ఫలాలు నేటి తరానికి అర్ధమయ్యేలా దేశభక్తిని చాటి చెప్పేలా వివిధ కార్యక్రమాలు రూపొందించనున్నారు. ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.ఎ. రెహమాన్, ఉపాధ్యాయులు విజయరాజు, నాగేశ్వరరావు, సత్యం, సతీష్, సురేష్, రేణుకా దేవి, శ్రీనివాస్ రెడ్డి, పుష్ప లీల, శ్రీనివాస్, రఘుపతి, సోని, సతీష్ కుమార్, శ్రీలత, పాల్గొన్నారు.

## కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐలు యజమాన్యాలు చెల్లించాలి

కేసముద్రం, ఆగస్టు 08, ప్రభాతవార్త:

వ్యవసాయ మార్కెట్ పరిధిలో బిల్లులు ట్రైనీ కంపెనీలో పనిచేసే హమాలీ కూలీ పనుల హమాలీ కార్మికులకు పిఎఫ్, ఈఎస్‌లు యజమాన్యాలు



చెల్లించాలని ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న సోమవారం డిమాండు చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో బానోత్ కిషన్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ పరిధిలో పనిచేస్తున్న 700 మంది హమాలీలు నలభై సంవత్సరాలుగా కేసముద్రం మిల్లులో, ట్రైనీ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐలు చెల్లించటం లేదని తెలిపారు. యజమాన్యాలు వెంటనే చెల్లించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, వీరస్వామి, రామస్వామి, లక్ష్మణ్, బాలు, పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

తొర్రూరు, ఆగస్టు 08, ప్రభాతవార్త:

గ్రామ పంచాయితీ సిబ్బందికి మల్టీపర్పస్ పని విధానాన్ని ఉపసంహరించుకోవాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండలాధ్యక్షులు బాదె సంతోష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోకి వినతిపత్రం అందచేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామ పంచాయితీ వర్కర్స్‌కి ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. 11వ పీఆర్‌సి ప్రకారం 33 శాతం గ్రామ పంచాయితీ వర్కర్స్‌కు అమలు చేయకపోవడం విచారకరమన్నారు. అదేవిధంగా పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కార్మికులందరికీ కల్పించాలని, సిబ్బందిని పర్మినెంటు ఉద్యోగులుగా చేయాలని డిమాండు చేశారు. కనీస వేతనం 26 వేలు ఉండేటట్లుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, రాజు, యాకూబ్, దేవేందర్, క్రాంతి, రాజ్‌కుమార్, తదితరులు ఉన్నారు.






## కాంగ్రెస్ ఆధ్వర్యంలో 'ఏపూరు' జయంతి

గూడూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త

దివంగత మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ ఏపూరు శ్రీనివాసరెడ్డి 84వ



జయంతిని కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు ఆయన నివాసగృహం సమీపంలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహం వద్ద ఈ వేడుక చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్‌పార్టీకి ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో గూడూరు బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామి, శ్రీపాల్‌రెడ్డి, చంటి స్వామి, రాసమల్ల యాకయ్య, గోపగానికి యాదగిరి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రను విజయవంతం చేయాలి

గూడూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త

భారత స్వాతంత్ర్య వ జ్రోత్సవాల వేడుకల నేపథ్యంలో కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు గూడూరు మండలంలో ఈనెల 9న నిర్వహించనున్న కాంగ్రెస్ పాదయాత్రకు పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి స్వామి కోరారు. భారతదేశ నిర్మాణంలో కాంగ్రెస్‌పార్టీ అప్పుడు పోషించిన కీలక పాత్ర గురించి నేటి తరానికి తెలియజెప్పడంతో పాటు స్వతంత్ర భారతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేడు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కాంగ్రెస్‌పార్టీ ఈ పాదయాత్రలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అన్ని జిల్లాల్లో ప్రతి రోజు 75 కిలోమీటర్లు పాదయాత్ర చేయాలని పార్టీ నిర్ణయించిన క్రమంలో మహబూబాబాద్ జిల్లాలో మొదటిరోజు గూడూరు మండలంలో ఈనెల 9న పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోజు ఉదయం 10 గంటలకు గూడూరు నుండి మండలంలోని తీగలవేణి వరకు పాదయాత్ర ఉంటుందని, మండలంలోని కాంగ్రెస్‌పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దెత్తున తరలిరావాలని కత్తి స్వామి కోరారు.

## గుడి నిర్మాణానికి రూ.50వేలు విరాళం

గూడూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త

గూడూరు శివారు వడ్డెరగూడెంలో నూతనంగా చేపట్టిన ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి ఇదే గ్రామానికి చెందిన ఓర్సు భిక్షపతి, భాగ్యలక్ష్మి దంపతులు రూ.50వేలు విరాళంగా అందజేసినట్లు ఉపసర్పంచ్ శివరాత్రి సంపత్ తెలిపారు. వృత్తి రీత్యా హైదరాబాద్‌లో ఉంటున్న వీరిని విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించేందుకు ఆలయ కమిటి ప్రతినిధులు వెళ్లిన క్రమంలో వారు గుడి కొరకు విరాళం అందజేసినట్లు తెలిపారు.

## 11న గూడూరు మండల సభ

గూడూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త

గూడూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 11న నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ విజయలక్ష్మి తెలిపారు. మండల పరిషత్ సమావేశ హాల్‌లో ఆరోజు ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి మండలంలోని ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, వివిధశాఖల మండల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఎంపిడిఓ కోరారు.

# స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కె. శశాంక**



**ప్రతినిధి, ప్రభాతవార్త, మహబూబాబాద్:** జాతీయ భావం పెంపొందించేలా స్వాతంత్ర భారత వజ్రోత్సవ కార్యలక్రమాలను అధికారులు సమన్వయతో నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌తో కలిసి వేడుకలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్ సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ 75 వసంతాలు పూర్తి చేసుకున్న స్వతంత్ర భారతంలో స్వతంత్ర పోరాట ఫలితాలను మనమందరము అనుభవిస్తున్నా మని, ఆ స్పూర్తిని, ప్రేమను, జాతి భావాన్ని ఇప్పుడున్న తరాలకు అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుం దన్నారు. 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు ప్రతిరోజు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం చేపట్టాలన్నారు. జాతీయ జెండాను ప్రతి ఇంటిపై ఎగురవేసే సమయంలో ఇతర జెండాల కంటే ఎత్తులో ఉండాలని నేడు గాంధీ సినిమా ప్రదర్శన చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు రమాదేవి, సన్యాసయ్య, హరీష్ రాజ్, నర్మద, ఎండి. అబ్దులహై, సత్యనారాయణ, సూర్యనారాయణ, సుధాకర్, తదితరులు ఉన్నారు.



# ప్రజావాణిలో వినతులను స్వీకరించిన కలెక్టర్

**భూపాలపల్లి, ఆగస్టు08, ప్రభాతవార్త** ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వ హించిన ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ వినతులను స్వీకరించారు. అనంతరం వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

# వినతులను స్వీకరించిన ఎస్పీ

**భూపాలపల్లి, ఆగస్టు08, ప్రభాతవార్త**



ప్రజలకు మెరుగైన సేవలందిస్తే పోలీస్ శాఖ ప్రతిష్ట పెరుగుతుందని బాధితులకు మేమున్నామని భరోసా కల్పించాలని చట్టపరంగా న్యాయం చేయాలని జయశం కర్ భూపాలపల్లి ఎస్పీ సురేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివస్ కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్య లపై వచ్చిన బాధితుల నుంచి ఎస్పీ పిర్యాదులను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన ప్రజాదివస్‌లో జిల్లా నలుమూలల నుండి వచ్ని వారి నుండి పిర్యాదులను స్వీకరించి తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# విద్యార్థులు లక్ష్య సాధనతో ముందుకు సాగాలి

**ఏసిపి సంపత్‌రావు**

**నల్లబెల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త**




విద్యార్థులు కష్టపడి ఇష్టంగా పోటితత్వంతో చదివి సమాజంలో సుస్థిర స్థానం కల్పించుకోవాలని నర్స ంపేట ఏసిపి ఏ.సంపత్‌రావు విద్యార్థులకు సూచించారు. మండలంలోని మేడపల్లి జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సైబర్ నేరాలు, ఉమెన్ సేఫ్టీ, రోడ్డు ప్రమాధాలతో పాటు వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏసిపి మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే స్నేహ సంబందాలు పెంపొందచుకొని పోటీ తత్వంలో ఇష్టంగా చదువుకొని లక్ష్య సాధన వైపు వెళ్లాలని ఆయన పేర్కొన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. బాలలు, మహిళల రక్షణకు సంబందించిన అంశాలపై పలు సూచనలు చేశారు. బాల్యవివాహాలు, మహిళలపై జరిగే దాడుల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు ఈ సంటనలపై పోలీసులకు ఫిర్యాదు చేసి రక్షణ పొందాలన్నారు. రోడ్డు ప్రమాదాల విషయంలో పోలీస్ రవాణా శాఖ సూచించే సూచనలను తప్పనిసరిగా పాటించి రోడ్డు ప్రమాధాలను నివారించే విధంగా విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు సమీప ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తక్షణ రక్షణ కోసం 1098తో పాటు, 100కు ఏ వేళలో అయినా సమాచారం అందించి తగు న్యాయాన్ని పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ సీఐ సూర్యప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్థానిక ఎస్ఐ నార్లాపురం రాజారాం, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలు,వసతి గృహాలలో స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి



**వీడియో కాన్పెరెన్స్‌లో పీఓ అంకిత్**

**ఏటూర్‌నాగారం, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ఐటీడీఏ పరిధిలోని ప్రతి ఆశ్రమ పాఠశాలలు మరియు వసతి గృహాలలో భారత స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని పీవో అంకిత్ అన్నారు. డిప్యూటీ డైరెక్టర్ పోచం ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫెరెన్స్ సమావేశంలో ప్రాజెక్టు అధికారి అంకిత్ (ఐఏఎస్) పాల్గొని మాట్లాడుతూ ఆగస్టు 8 నుంచి 22 వరకు వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి పాఠశాల వసతి గృహాలలో హెల్త్ అండ్ శానిటేషన్ అధికారులను నియమించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి పాఠశాల మరియు వసతి గృహాల సిబ్బంది ములుగు వెలుగు యాప్ లో హాజరు తప్పసరిగా వేయాలని , విద్యార్థులు బడి బయట లేకుండా హాజరు శాతం పెంచాలని సూచించారు. ప్రతి పాఠశాల మరియు వసతిఇ గృహాల విద్యార్థులకు కరోనా వ్యాక్సినేషన్, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఆర్వో ప్లాంట్ వివరాలను తెలుసుకొని తగు సూచనలను పీఓ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటీడీఓ, పీఎంఆర్సీ స్టాఫ్, ప్రధానో ధ్యాయులు, హెచ్ డబ్ల్యూవోలు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి

**ప్రతినిధి, ప్రభాతవార్త, మహబూబాబాద్:** జిల్లా వ్యాప్తంగా కొత్తగా ఓటరుగా నమోదు కోసం ఫారం 6ను సమర్పించాలని, ఫారం 6బితో ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని, ఆధార్ లేని సందర్భంలో 11 గుర్తింపు పత్రాలు సమర్పించి అనుసంధానం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ఓటరు ఫారాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం కొత్త ఓటర్ల కోసం ధరఖాస్తు ఫారం 6, ప్రస్తుతం ఉన్న ఓటరు జాబితాలో పేరు నమోదు చేయడం, తొలగించడం కొరకు అభ్యంతరాలకు సంబంధించిన ధరఖాస్తు ఫారం 7, ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితాలో నివాస మార్పు నమోదు చేసుకోవాలన్నారు. గుర్తింపు కోసం ఫొటో, ధరఖాస్తు ఫారం 8, ఓటర్ల జాబితా ప్రమాణీకరణ ఉద్దేశం కోసం ఆధార్ సంఖ్య సమాచారం లేకపోతే 6బిని వినియోగించుకోవాలన్నారు. ఫారం 6బి, ఎస్ఎస్ఆర్ 2023 పై బిఎల్‌వోలు, సంబంధిత అధికారులు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు కొమురయ్య, రమేష్, తహశీల్దార్ నాగభవాని, డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# నెల్లికుదురులోనే కొనసాగించాలని రాస్తారోకో

**నెల్లికుదురు, ఆగస్టు 8,ప్రభాతవార్త**




ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన నూతన మండలం ఇనుగుర్తి మండలంలో మేచరాజుపెల్లి గ్రామాన్ని కలుపొద్దని,పాత మండలం నెల్లికుదురులోనే యదావిధిగా కొనసాగించాలని గ్రామానికి చెందిన నాయకులు రాపాక అనీల్,కోటగిరి కిరణ్,ఎల్తూరి శ్రీనివాస్,యాకాంబ్రం,హహేష్,వెంకట సోములు,మల్లయ్య,ఆలేటి ఉప్పలయ్య,రామగిరి వెంకటేశ్వర్లు,వంగరి యాకయ్య,ఆలేటి అశోక్,ఆలేటి యాకాంబ్రంలు స్థానక భస్టాండ్ సెంటర్లో రాస్తారొఖో నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ...ప్రస్తుతం ఉన్నటువంటి మండలం నెల్లికుదురులోనే కొనసాగించాలని,నూతన మండలం ఇనుగుర్తిలో కలుపడం వలన మా గ్రామం డివిజన్ మార్పుతో అనేక దూరం పోవాలి స వస్తుందన్నారు.ప్రస్తుతం ఉన్న మండలం నెల్లికుదురు తొర్రూరు డివిజన్‌లో ఉండటం వలన స్వల్ప దూరమే ఉండి ఇటు మండలం పనులు,అటు రెవిన్యు డివిజన్ పనులను ప్రజలు చేసుకొవడానికి అనుకూలంగా ఉందన్నారు. గ్రామానికి చెందిన కొంతమంది మాత్రమే కావాలని ఇనుగుర్తి మండలం పాట పాడుతున్నారని,గ్రామానికి చెందిన మేజారీటీ ప్రజలు నెల్లికుదురు మండలాన్నే కోరుకుంటున్నారన్నారు. అధికారులు, ప్రభుత్వం ఈ విషయాన్ని గ్రహించి ఉన్న మండలంలోనే మా మేచరాజుపెల్లి గ్రామాన్ని ఉంచాలని వేడుకుంటున్నామన్నారు. అనంతరం స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవి నేతృత్వంలో మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ యోగీశ్వర్‌రావు,ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ శేషా ద్రీకి గ్రామస్తులతో కలిసి వినతి పత్రాలు అందచేశారు.రాస్తారోఖో సందర్బంగా రాకపోకలు నిలిచిపోవడంతో పోలీసులు రంగప్రవేశం చేసి రాస్తారొఖోను విరమింప చేశారు.